కర్నూలు | నంద్యాల
వార్త
14 అక్టోబర్ 2025 మంగళవారం పేజీలు 4

# ప్రధాని పర్యటన.. సక్సెస్ కావాలి

**: కమాండ్ కంట్రోల్ రూమ్ సమర్థవంతంగా పని చేయాలి**
**స్పెషల్ ఆఫీసర్ వీర పాండియన్**



**కర్నూలు, అక్టోబర్ 13, ప్రభాతవార్త :** కమాండ్ కంట్రోల్ రూమ్ సమర్థవంతంగా పని చేయాలని ప్రధానమంత్రి ప్రోగ్రామ్ స్పెషల్ ఆఫీసర్, సీనియర్ ఐఏఎస్ అధికారి వీర పాండియన్ సూచించారు. సోమవారం నన్నూరు రాగమయూరి గ్రీన్ హిల్స్ వద్ద ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ రూమ్‌ను ఆయన సందర్శించి, సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కంట్రోల్ రూమ్‌లో పనిచేసే సిబ్బంది 24 గంటలు షిఫ్ట్‌ల వారీగా విధులు నిర్వర్తించాలని, ప్రతి మూడు గంటలకు ఒకసారి టీమ్‌ల నుండి సమాచారాన్ని సేకరించాలని సూచించారు. పనులు సమయానుసారం ప్రారంభమవుతున్నాయా, నిర్దేశిత సమయంలో పూర్తవుతున్నాయా అనే వివరాలు నిరంతరంగా సేకరించి నివేదించాలని తెలిపారు. జరుగుతున్న పనుల వివరాలను ఎస్ఎంఎస్ రూపంలో పంపించి, ఆలస్యమవుతున్న లేదా నిలిచిపోయిన పనులను ప్రత్యేకంగా హైలైట్ చేయాలని ఆదేశించారు. సమావేశంలో జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి, ఐఏఎస్ అధికారులు విజయ సునీత, దినేష్, జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్, ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, ట్రైనీ కలెక్టర్ సందీప్ రఘువంశీ, సచిన్ తదితరులు పాల్గొన్నారు.

## పీఎం సభకు వచ్చే ప్రజలకు సదుపాయాలు కల్పించండి

**– రాష్ట్ర రెవెన్యూ రిజిస్ట్రేషన్ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్**

**కర్నూలు, అక్టోబర్ 13, ప్రభాతవార్త :** బహిరంగ సభకు వచ్చే ప్రజలకు మంచినీరు, రవాణా, వైద్య సదుపాయాలు సమృద్ధిగా కల్పించాలని రాష్ట్ర రెవెన్యూ రిజిస్ట్రేషన్ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ సూచించారు. సోమవారం నాడు ప్రధానమంత్రి పర్యటన సందర్భంగా నన్నూరులోని రాగమయూరి గ్రీన్ హిల్స్ వద్ద ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ రూంలో ప్రధానమంత్రి పర్యటన ఏర్పాట్లపై మంత్రులు సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో రాష్ట్ర పురపాలక మరియు పట్టణాభివృద్ధి శాఖ మంత్రి నారాయణ, ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, రెవెన్యూ రిజిస్ట్రేషన్ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, రోడ్లు-భవనాలు, పెట్టుబడులు మరియు మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి, రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు. మంత్రులు మాట్లాడుతూ – ప్రధాని మోదీ పర్యటన ఏర్పాట్లను సమగ్రంగా సమీక్షించి, ప్రతి అంశంలో పకడ్బందీ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. భద్రతా ఏర్పాట్లు కట్టుదిట్టంగా ఉండాలని, సభకు వచ్చే ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సదుపాయాలు అందుబాటులో ఉండాలని సూచించారు. ఈ సమావేశంలో ఐఏఎస్ అధికారి విజయ సునీత, ఎమ్మెల్సీ బీద రవిచంద్ర, అనంతపురం ఎంఎల్ఏ దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్, ఆదోని ఎంఎల్ఏ డా. పార్థసారథి, కమలాపురం ఎంఎల్ఏ కృష్ణ చైతన్య రెడ్డి, గిద్దలూరు ఎంఎల్ఏ అశోక్ రెడ్డి, కందుకూరు ఎంఎల్ఏ నాగేశ్వరరావు, కనిగిరి ఎంఎల్ఏ నరసింహారెడ్డి, జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్, ఏపీ మారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్య, ఏపీఐఐసీ చైర్మన్ మంతెన రామరాజు తదితరులు పాల్గొన్నారు.



# మళ్లీ విజృంభిస్తున్న.. డెంగీ జ్వరాలు..!



- పారిశుద్ధ్యలోపమా,అధికారుల నిర్లక్ష్యమా..? జిల్లా అధికారులకే తెలియాలి
- వెల్దుర్తిలోని 15వ వార్డుకు చెందిన నలుగురికి డెంగీ జ్వరాలు..
- సిద్ధనగట్టు,చెరుకులపాడు,నర్సాపురం గ్రామాల్లోను.. డెంగీ జ్వరం బాధితులు
- రత్నాపల్లి,యల్.కొట్టాలలో వైరల్ జ్వరాలు...
- వీరంతా వెల్దుర్తి సిహెచ్‌సిలో వైద్యసేవలు పొందుతున్న వైనం..



**వెల్దుర్తి,అక్టోబర్13,ప్రభాతవార్త :** వెల్దుర్తి మండలంలో తగ్గ పోయాయను కుంటున్న డెంగీ జ్వరాలు గత వారం రోజులుగా మళ్లి విజృంభిస్తున్నాయి. పారిశుద్ధ్యలోపమా,అధికారుల నిర్లక్ష్యమో, పర్యవేక్షణ లోపమా జిల్లా అధికారులకే తెలియాలని మండల ప్రజలు ప్రశ్నిస్తున్నారు. మండల కేంద్రమైన వెల్దుర్తి పట్టణంలోని 15వ వార్డుకు చెందిన నలుగురికి డెంగీ జ్వరాలు రావడం వారు స్థానిక సిహెచ్‌సిలో వైద్యసేవలు పొందడం జరుగుతుంది. ఎమ్మార్పీఎస్ జిల్లానాయకులు నాయకంటి గిద్దయ్యకు గత రెండు రోజులుగా జ్వరం రావడంతో ఆదివారం వెల్దుర్తి సిహెచ్‌సిలో చేరాడు. అతనికి వైద్యపరీక్షలు నిర్వహించి డెంగీ జ్వరం వచ్చినట్లు వైద్యులు తెలిపారని గిడ్డయ్య తెలిపారు. వెల్దుర్తి అంబేద్కర్ గురుకులం పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న వెల్దుర్తి విద్యార్థినీ అమలకు గత 4రోజులుగా జ్వరం రాగా ఆ విద్యార్థినీ ఆదివారం అడ్మిట్ అయ్యింది. ఈమెకు డెంగీ జ్వరం వచ్చినట్లు వైద్యులు సోమవారం ధృవీకరించారు. అదే వార్డుకు చెందిన ముస్లిం అబ్రాయి,1 సంవత్సరం బాబుకు సైతం డెంగీ జ్వరం వచ్చి వైద్యసేవలు పొందుతున్నారు. అదేవిధంగా మండలంలోని నర్సాపురం గ్రామంలోని మహబూబ్‌బీ గత రెండు రోజుల కిందట శనివారం అడ్మిట్ కాగా వైద్యపరీక్షలు చేసి డెంగీ జ్వరమని తెలిపారు. సిద్ధనగట్టుకు చెందిన రేణుక అనే మహిళ గత 8 రోజులుగా వెల్దుర్తి సిహెచ్‌సిలోనే డెంగీ జ్వరంతో వైద్యసేవలు పొందుతుంది. ఇక చెరుకులపాడుకు చెందిన సువర్ణ శుక్రవారం అడ్మిట్ కాగా ఆమె సైతం డెంగీ జ్వరంతో అల్లాడుతుంది. మండలంలోని రత్నాపల్లికి చెందిన సుమిత్ర అనే మహిళ,యల్.కొట్టాలకు చెందిన 10 ఏళ్ల బాలుడు ఈశ్వర్ వైరల్ జ్వరాలు. రక్తకణాలు





తక్కువగా ఉన్నట్లు వైద్యులు తెలిపారని కుటుంబసభ్యులు తెలిపారు. వీరంతా వెల్దుర్తి సిహెచ్‌సిలో వైద్యసేవలు పొందుతున్నారు. ఆగస్టు 25,2025న వెల్దుర్తి...

• వివరాలు 2లో

## శ్రీశైలంలో నూతన బోర్డ్ ప్రమాణస్వీకారం

**: పాల్గొన్న ఏపీ ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్**



**శ్రీశైలం అక్టోబర్ 13 ప్రభాతవార్త:** శ్రీశైలం దేవస్థానంలో నూతనంగా ప్రభుత్వం ప్రకటించిన ధర్మకర్తల మండలి ప్రమాణస్వీకారం అట్టహాసంగా ప్రారంభమైంది స్థానిక చంద్రవతి కళ్యాణ మండపంలో శ్రీస్వామి అమ్మవారికి ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు చేసి కర్పూరహారతులిచ్చి అనంతరం పాలక మండలి చైర్మన్ పోతుగుంట రమేష్ నాయుడు,సభ్యులు మొత్తంగా 17 మందితో దేవస్థానం అసిస్టెంట్ కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి ప్రమాణస్వీకారం చేయించారు అట్టహాసంగా ప్రారంభమైన ట్రస్ట్ బోర్డ్ ప్రమాణస్వీకారంలో ఏపీ ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ పాల్గొన్నారు బోర్డ్ సభ్యులలో ఇద్దరు సభ్యులు గైర్హాజరు అయ్యారు అయితే నేడు ప్రమాణస్వీకారం చేసిన చైర్మన్, సభ్యులు రెండు సంవత్సరాల పాటు దేవస్థానం ధర్మకర్తల మండలిగా కొనసాగనుంది.



## ప్రధాని మహాసభకు ప్రజలు నిరీక్షిస్తున్నారు

**: మంత్రి టీజీ భరత్ ,నిమ్మల రామానాయుడు**



**కర్నూలు హాస్పిటల్ అక్టోబర్ 13 ప్రభాతవార్త :** కర్నూలు నంద్యాల ఉమ్మడి జిల్లాలలో 16వ తేదీ జరగబోయే ప్రధానమంత్రి జీఎస్టీ మహా సభ కూటమి నాయకుల్లో పండగ వాతావరణం తీసుకొనివచ్చింది ప్రధానమంత్రి మహాసభను విజయవంతం చేయాలని జిల్లా అధికారుల నుండి టిడిపి జిల్లా అధ్యక్షులు మంత్రులు ఎమ్మెల్యేలు పార్టీ శ్రేణులు సభ ఏర్పాటుకు సంబంధించి ఏర్పాటలో నిమగ్నమై ఉన్నారు ఈ సందర్భంగా సోమవారం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, జల వనరులు భారీ నీటి పారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు కార్యక్రమం ఏర్పాట్లును పరిశీలించడానికి కర్నూలు కు విచ్చేశారు వీరితో పాటు రాష్ట్ర పరిశ్రమలు వాణిజ్యం ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భారత్ జిల్లా అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి సోమశిట్టి వెంకటేశ్వర్లు ఉన్నారు మొదటగా కలెక్టర్ కార్యాలయం సర్కిల్లో ఉన్నటువంటి స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు తదుపరి కన్నులు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నందు పత్రిక సమావేశం నిర్వహించరు ఈ సందర్భంగా టీజీ భరత్ మాట్లాడుతూ ప్రధాని రాక కోసం కర్నూలు నంద్యాల ఉమ్మడి జిల్లాల ప్రజలు ఎంతో నిరీక్షణగా వేచి చూస్తున్నారు అని ప్రధాని ఆంధ్ర ప్రదేశ్ రాష్టానికి వివరాలు ఇస్తారో కర్నూలు ప్రజలతో పాటు కూటమి ప్రభుత్వం కూడా ఎదురుచూస్తుందని అనంతపురం నుండి కర్నూలు వరకు ఇండస్ట్రియల్ కాల్డారుగా అభివృద్ధి చేయడానికి ప్రణాళిక సిద్ధమవుతుందని వెనుకబడిన కర్నూలు ప్రాంతానికిఏమైనా వరం ప్రకటిస్తారా అని ఆశాభావం వ్యక్తం చేశారు పల్లా శ్రీనివాసులు మాట్లాడుతూప్రధాని మహాసభను విజయవంతం చేయడానికి కర్నూలు ప్రజలు నాయకులు అందరూ సమిష్టిగా కలిసి పనిచేసే విజయవంతం చేయాలని కూటమి ప్రభుత్వం అన్ని ప్రాంతాలను సమానంగా చూస్తుందని ఈ సభ ప్రధానంగా జిఎస్టి సంస్కరణలకు సంబంధించి ప్రజలకు వాటిపై కలిగే లాభాలను తెలియజేయడానికే అని దీనివలన ప్రతి కుటుంబం సంవత్సరానికి 10000 రూపాయల వరకు ఆరో చేసుకుంటుంది అని ఆయన తెలియచేశారుమంత్రి నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ కర్నూలు జిల్లాలో డ్రోన్ హబ్ చేయటానికి చంద్రబాబు వార్త నేడు లోకేష్ ఎంతగానో కృషి చేశారని అలగే వైజాగ్ నందు ప్రపంచ డేటా హబ్ ఏర్పాటుకు 8500 కోట్ల రూపాయలతో ప్రణాళిక సిద్ధం చేశారని పర్యాటక రంగం అభివృద్ధి దిశగా శ్రీశైలం లో యాత్రికుల కొరకు ఫైవ్ స్టార్ హోటల్ ప్రతిపాదన ఉందని కావున ప్రధాని సభను కర్నూలు నంద్యాల ఉమ్మడి జిల్లాలు అధికారులు నాయకులు ఉమ్మడిగా కలిసి విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు . నాలుగు స్లాబులు ఉన్న జిఎస్టి రెండు స్లాబులుగా రెండు స్లాబ్ లు ఉన్న జీఎస్టీని జీరో స్లాబ్ గా చేసిన ఘనత ఎన్డీఏ ప్రభుత్వానికి చెందుతుంది అని ఎస్టీలను కేటగిరి వారిగా తగ్గించడం చాలా గొప్ప చర్య అని ఈ ఫలాలు అందరికీ అందేలా జిల్లా యంత్రాంగం కృషి చేయాలని తెలియచేశారు ఈ కార్యక్రమంలో కన్నులు జిల్లా పార్లమెంట్ అధ్యక్షులు నా జిల్లా టిడిపి పార్టీ అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి కూడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు ఎమ్మెల్సీ బీటీ నాయుడు మాజీ ఎంపీ సంజీవ్ కుమార్ నాగేశ్వర యాదవ్ ముంతాజ్ హనుమంతరావు చౌదరి ధరూర్ జేమ్స్ సత్రం రామకృష్ణ కార్యకర్తలు పాల్గొన్నారు



# ప్రధాని పర్యటనకు.. పకడ్బందీ భద్రత..!

**: డ్రోన్ల ఎగురవేతపై నిషేధం - జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్**



**కర్నూలు, అక్టోబర్ 13, ప్రభాతవార్త :** ఈ నెల 16వ తేదీన కర్నూలులో జరిగే ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పర్యటనను దృష్టిలో ఉంచుకుని 7,500 మంది పోలీసులతో పకడ్బందీ భద్రతా ఏర్పాట్లు చేపట్టామని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ తెలిపారు. సోమవారం కర్నూలు పుల్లారెడ్డి ఇంజినీరింగ్ కళాశాల సమీపంలోని యూబిఆర్ కన్వెన్షన్ హాల్‌లో బందోబస్తు విధుల్లో పాల్గొననున్న అడిషనల్ ఎస్పీ నుండి ఎస్సై స్థాయి అధికారులతో సమావేశం నిర్వహించి దిశానిర్దేశం చేశారు. ప్రధాని పర్యటన ప్రాంతాల్లో 200 సీసీ కెమెరాలతో నిఘా, డిజిపి కంట్రోల్ రూమ్ నుండి మానిటరింగ్, మరియు ఎయిర్‌పోర్టు, సభా ప్రదేశం, పార్కింగ్ ప్రాంతాల వద్ద కట్టుదిట్టమైన భద్రత ఉంటుందని చెప్పారు. బహిరంగ సభ ప్రాంతానికి ఏడు మంది ఎస్పీ స్థాయి అధికారులను కేటాయించామని, అధికారులు సెక్టార్ ఇంచార్జ్‌ల సమన్వయంతో విధులు నిర్వర్తించాలని సూచించారు. ఫోటోలు, వీడియోలు తీయరాదని బందోబస్తు సిబ్బందికి హెచ్చరిక జారీ చేశారు. రమఅక్టోబర్ 14 నుండి 16 వరకు కర్నూలు సబ్ డివిజన్‌లోగా ప్రకటించామని తెలిపారు. డ్రోన్ల వినియోగం పూర్తిగా నిషేధించబడిందని, నిబంధనలు ఉల్లంఘిస్తే




చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కర్నూలు, నంద్యాల జిల్లాల నుండి సుమారు 7,000 బస్సుల్లో ప్రజలు బహిరంగ సభకు రానున్నారు. ఇందులో 3,000 ఆర్టీసీ బస్సులు, 4,000 ప్రైవేట్ బస్సులు ఉన్నాయని తెలిపారు. భద్రతా చర్యలను మరింత కట్టుదిట్టం చేస్తున్నామని, ప్రజలు, అధికారులు అందరూ సహకరించాలని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ కోరారు.

# కల్తీ మద్యంతో.. ప్రాణాలు తీస్తున్న కూటమి ప్రభుత్వం




**కర్నూలు అర్బన్ అక్టోబర్ 13 ప్రభాతవార్త :** కల్తీ మద్యం కు వ్యతిరేకంగా వైఎస్ఆర్సీపీ నంద్యాల జిల్లా అధ్యక్షులు మరియు మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి, కర్నూలు నగర మేయర్ బి.వై. రామయ్య తో, కలిసి మద్యం బాటిళ్లతో కర్నూలు ఎక్సైజ్ సూపరిండెంట్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారుఅనంతరం ఎక్సైజ్ అధికారులకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ఏలుతున్న కూటమి ప్రభుత్వ పెద్దలు, రాష్ట్రాన్ని మద్యం మత్తులో ముంచెత్తారనీ ధ్వజమెత్తారు. ఎక్కడిక్కడ నకిలీ ఫ్యాక్టరీలు పెట్టి, కల్తీ మందు తయారుచేసి, ప్రజల ప్రాణాలను పణంగా పెట్టి, అడ్డంగా కోట్ల రూపాయల సంపాదించుకుంటున్న ఒక దారుణమైన మాఫియా కథ ఇటీవలే బటయపడిందనీ తెలిపారు. చిత్తూరు జిల్లా నియోజకవర్గం తంబళ్లపల్లె, ములకల చెరువులో మరియు బెజవాడలోను బయటపడ్డ టీడీపీ వాళ్ల కల్తీ ఫ్యాక్టరీ లింకులు. ఈ మందు మాఫియా ఎంత విస్తారంగా ఉందో అందరికి తెలుస్తుంది. వాళ్ల చేసే మద్యం అక్రమాలకు సంబంధించి ప్రతి ఆధారం కూడా ఫొటోలు, వీడియోల ద్వారా బయటపడింది. వీళ్ల నకిలీ మద్యాన్ని తయారు చేయడం, రాష్ట్రవ్యాప్తంగా టీడీపీ వాళ్ల చేతుల్లోనే ఉన్న లిక్కర్ షాపులకు సప్లై చేయడం, వాళ్ల అక్కడ అమ్మడం, టీడీపీ వాళ్ల చేతుల్లోనే ఉన్న బెల్టుషాపులకు సప్లై చేయడం ఇదంతా ఒక దందాలా కొనసాగుతోంది. ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే... నకిలీ మద్యాన్ని నియంత్రిం చాలన్న ఉద్దేశం ఉంటే, . నియోజకవర్గాల వారీగా తనిఖీలు చేసి మొత్త కల్తీ మద్యం ఫ్యాక్టరీలను బయటకు తీసేవాళ్లు. అని కాటసాని రాంభూపాల్ రెడ్డి అన్నారు.. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సీపీ కార్పొరేటర్లు, మండల నాయకులు, మహిళలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బైక్ డివైడర్‌ను ఢీకొట్టి.. వ్యక్తి మృతి

**ఆళ్లగడ్డ, అక్టోబర్ 13, ప్రభాతవార్త:** ఆళ్లగడ్డ మండల పరిధిలోని చింతకొమ్మలదిన్నె సమీపంలో నేషనల్ హైవేపై సోమవారం ఆళ్లగడ్డ నుండి చాగలమర్రి వైపు బైక్‌పై వెళ్తున్న వ్యక్తి అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. మృతుడు గాదెగూడూరు గ్రామానికి చెందిన జయచంద్రారెడ్డిగా గుర్తించారు. పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని ఆళ్లగడ్డ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.



## ప్రజా సమస్యలు సంతృప్తిస్థాయిలో పరిష్కరించండి

**నంద్యాల, అక్టోబరు 13,ప్రభాతవార్తప్రతినిధి :** ంప్రజల సమస్యలను సంతృప్తి స్థాయిలో పరిష్కరించాలని డిఆర్ఓ రామునాయక్ కోరారు. సోమవారము కలెక్టనేట్‌లోని పిజిఆర్‌యస్ హాల్లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమము నిర్వహించారు. ఈకార్యక్రమంలో డిఆర్ఓ రామునాయక్ డిప్యుటి కలెక్టర్లు జిల్లా అదికారులు పాల్గొని ప్రజల నుండి అర్జిలు స్వీకరించారు. ఈసందర్భముగా డిఆర్ఓ మాట్లాడుతూ ప్రజా సమస్యలపరిష్కార వేదిక ద్వారా ప్రజలనుండి స్వీకరించిన అర్జిలను నాణ్యతతో వేగవంతముగా సంతృప్తి స్థాయిలో పరిష్కరించాలని అదికారులకు సూచించారు. ప్రజల నుంచి అందిన ప్రతి పిర్యాదును జవాబుదారీతముతో పరిస్కారించాల న్నారు. పిజిఆర్‌యస్ అర్జీలతో పాటు ముఖ్యమంత్రి కార్యాలయం నుండి వచ్చిన పిర్యాదులపై ప్రత్యేక దృష్టి సారించి క్లియర్ చేయాలన్నారు. ప్రభుత్వం ప్రజాసమస్యలపరిస్కారానికి అదిక ప్రాదాన్యత ఇస్తుందని పిజిఆర్‌యస్ కార్యక్రమంలో వచ్చిన అర్జిలనుసంబందిత అదికారులు క్షుణంగా పరిశీలించి అర్జిలను బియాండు ఎస్ఎల్ఏలోకి వెళ్లకుండా నిర్దిష్టకాల వ్యవదిలో పరిస్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. నంద్యాల జిల్లా డోన్ మండలంలో డోన్ గ్రామానికిచెందిన రమీజా నాకు ముగ్గురు పిల్లలు ప్రభుత్వ పాటశాల్లో చదువుకొనుచున్నారు. తల్లికాఇ వందనము పథకము కింద నా అకౌంటుకు డబ్బులు జమకాలేదుదయ చేసి నాకు తల్లికి వందనము పతకము వర్థింప చేయాలని కోరారు. నంద్యాల మండలంల కందికాయలపల్లె గ్రామానికి చెందిన పి.వేంకటసుబ్బయ్య తనకు ముగ్గురు కుమారులు ఉన్నారు. ముగ్గరికి వివాహము అయింది. వీరికి రేషన్ కార్డు నుంఇ ఇవ్వైడన చేసి కొత్తరేషన్ కార్డు మంజూరు చేయాలని కోరారు. నంద్యాల మండలం జంబులదిన్నె గ్రామానికి చెందిన ఎల్ బాలపోలయ్య హౌసింగ్ పథకము కింద ఇల్లు మంజూరు అయింది, బిల్లులు మాంజూరు కాలేదని డిఆర్ఓకు వినతి పత్రాలు అందించిచారు. ఇంకా 188 అర్జిలు వచ్చాయని చెప్పారు.



# రాష్ట్రంలో నకిలీ మద్యంతో..400 మరణాలు..!

**– నకిలీ మద్యంపై వైసీపీ నిరసన**



**బనగానపల్లె, అక్టోబర్ 13, ప్రభాతవార్త :** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత విచ్చలవిడిగా తీసుకువచ్చిన నకిలీ మద్యం వల్ల ఇప్పటి వరకు రాష్ట్రంలో 400 మంది ప్రాణాలు కోల్పోయారని ఈమరణాలకు నకిలీ మద్యమే ప్రధాన కారణమని వైఎస్సార్‌సీపీ రా ష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్రా హార్షవర్ధన్‌రెడ్డి అన్నారు. బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి సూచన మేరకు కూటమి ప్రభుత్వ హాయంలో వచ్చిన నకిలీ మద్యానికి నిరసనగా సోమవారం వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్రా హార్షవర్ధన్‌రెడ్డి, జిల్లా ప్రచార కార్యదర్శి సిద్దంరెడ్డి రాంమోహన్‌రెడ్డి, ఎంపీపీ మానస వీణా, వైసీపీ నాయకులు, కార్యకర్తలు మహిళా కార్యకర్తలు నిరసన తెలిపారు. ఈనిరసన ప్రధాన రహదారి నుండి బనగానపల్లె ఎక్సైజ్ కార్యాలయం వరుకు సాగింది. కార్యాలయం ముందు మద్యాన్ని కిందపోసి తగలబెట్టారు. ఎక్సైజ్ ఎస్ఐ కమలాకర్‌కు వినతిపత్రం అందజేశారు. కర్రా హార్షవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రాష్ట్రంలో యద్దేచ్ఛగా నకిలీ మద్యం ఏరులై పారుతుందని దీనికి నిదర్శనమే చిత్తూరు జిల్లా పలకల చెరువు, ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహిం పట్నంలో బయటపడ్డ వేలాది బాటిళ్ళు, లేబుల్స్ అన్నారు. రాష్ట్రంలో నకిలీ మద్యంతో 400 మందికి పైగా నకిలీ మద్యంసేవించి మరణించారని కూలీపనులు చేసుకునే పేదలే ఈనకిలీ మద్యం తాగి ప్రాణాలు తీసుకున్నారు. నా జే బ్రాండ్ అన్న కూటమి ప్రభుత్వం ఇప్పుడున్న నకిలీ మద్యం ఏబ్రాండ్ చెపాలన్నారు. రాష్ట్రంలో విచ్చలవిడిగా బెల్టుషాపులకు అనుమతులు ఇచ్చిన కూటమి ప్రభుత్వం అఫ్రికాలో సైతం మద్యం డిస్ట్రిలేలు ఉన్నట్లు అఫిడవిట్‌లో నకిలీ మద్యం నాయకుడు టిడిపి ఇంచార్జ్ జయచంద్రారెడ్డి అతని అనుచరులేనని అన్నారు. నకిలీ మద్యంపై సిబిఐ విచారణ చేపట్టాలని నకిలీ మద్యం వల్ల చనిపోయిన కుటుంబాలను కూటమి ప్రభుత్వం ఆదుకోవాలని, ఈ నకిలీ మద్యం అరికట్టడంలో కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకోకపోతే వైసీపీ తరుపున పోరాటాలు ఉధృతం చేస్తామన్నారు. ఈనిరసనలో బనగానపల్లె జడ్పీటిసి సుబ్బలక్ష్మమ్మ, వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంబటి రవికుమార్ రెడ్డి, మండల వైసీపీ అధ్యక్షులు సన్నల జనార్ధన్ రెడ్డి, నియోజకవర్గ బూత్‌కమిటీ కన్వీనర్ తళ్లం సుబ్రమణ్యం, భానుముక్కల సహకార పరపతి సంఘం మాజీ అధ్యక్షులు నీలి శ్రీనివాసులు, జిల్లెల శంకర్‌రెడ్డి, యాగంటిపల్లె బండి బ్రహ్మానంద రెడ్డి, ఈశ్వర్‌నాయక్, కైప ప్రతాప్‌రెడ్డి, యర్రగుడి రామసుబ్బారెడ్డి, నందవరం పార్ధసారధిరెడ్డి, పసుపుల సర్పంచ్ మోహన్‌బాబు, 6వ వార్డు మెంబర్ కుమ్మరి సూరి, సోషల్‌మీడియా సురేష్, చౌడయ్య, శంకర్ నాయక్, నాగరాజు, బుర్రా శంకర్, ఉప్పలపాడు ఎర్రన్న, పెద్దన్న, నాగన్న, నాగరాజు, బనగానపల్లె పట్టణ వైసీపీ నాయకులు అబ్బాస్, మెకానిక్ అబేద్, అలీ, ఉశేన్, హైదర్ వెంకటేశ్వర్లు (దేవుడు) రియల్ ఎస్టేట్ వలి, గౌండా వలి, మద్దయ్య, తిరుపాల్, దస్తగిరి, వైసీపీ నాయకులు, కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

## మళ్లీ విజృంభిస్తున్న.. డెంగీ జ్వరాలు..!

**(మొదటి పేజీ తరువాయి ) :** ఎస్సీ కాలనీకి చెందిన చిన్నారి 7 సంవత్సరాల మోక్షిత డెంగీ జ్వరంతో వెల్దుర్తి,కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యసేవలు పొందుతూ కోలుకోలేక మరణించిన విషయం తెలిసేందే.

**– డెంగీ జ్వరాలకు కారణాలేమిటి..?**

వెల్దుర్తి పట్టణంలోని ప్రజలు పదే పదే డెంగీ జ్వరాల బారిన పడడం ఏమిటి? ఇందుకు కారణాలేమిటి?..వెల్దుర్తి సిహెచ్‌సి ఎదుట కాలనీలకు మురికి కాల్వలు లేకపోవడం, అక్కడక్కడ గుంతలలో మురికి నీరు నిల్వ ఉండడం,ఎంపిపిఎస్ మెయిన్ పాఠశాల సమీపంలో చిన్న వాన కురిసిన మురికి కాలువ నీరు రోడ్డుపైకి ఎక్కి నీరు ప్రవహించడం,ఉర్దూ పాఠశాల సమీపంలో మెయిన్‌రోడ్డు వద్ద సైతం కాలువలు నిండి పారడం,15వ వార్డులో కొన్ని చోట్ల మురికి కాల్వలు లేకపోవడం.కాల్వలు ఉన్న చోట శుభ్రం చేయకపోవడం, ఫాగింగ్ చేయక పోవడం, పిచికారి చేయకపోవడం కారణాలా,వైద్యశాఖ సిబ్బంది సీజనల్ వ్యాధులపై అవగాహన కార్యక్రమాలు చేస్తున్నారో లేదో జిల్లా,మండల అధికారులకే తెలియాలి.

**– డెంగీ కేసులపై డిప్యూటీ ఎంపిడిఓ వివరణ....**

వెల్దుర్తి మండలంలో దాదాపుగా 8 మందికి డెంగీ కేసులు నమోదై వెల్దుర్తి సిహెచ్‌సిలో వైద్యసేవలు పొందుతున్న విషయాలపై డిప్యూటీ ఎంపిడిఓ రవికిశోర్‌ను ప్రభాతవార్త వివరణ కోరగా ఇటీవల కురుస్తున్న వర్షాలకు వాన నీరు కుంటలలో నిల్వ ఉన్నది వాస్తవమే అన్నారు.దోమలు ప్రబలి జ్వరాల బారిన పడుతున్న విషయంపై ఆయన మాట్లాడుతూ వెల్దుర్తితో పాటు మండలంలోని అన్ని గ్రామపంచాయతీల్లో పారిశుద్ధ్యకార్యక్రమాలు చేపడుతామన్నారు.పిచికారి చేయడం,బ్లీచింగ్ చల్లించడం,ఫాగింగ్ చేయడం,మురికి కాల్వలు శుభ్రం చేయించడం,త్రాగునీటి ట్యాంకులను కడిగించడం చేస్తామన్నారు.ఈ విషయాలపై సంబంధింత అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకుంటామన్నారు.పారిశుద్ధ్యంపై ఎవరైనా,ఎక్కడైనా నిర్లక్ష్యం వహిస్తే ఆ అధికారులపై చర్యలు తీసుకుంటామన్నారు.

## నేడు హనుమంతుగుండం సొసైటి రైతుల సమావేశం

**కొలిమిగుండ్ల, అక్టోబర్ 13, ప్రభాతవార్త:**

కొలిమిగుండ్ల మండల పరిధిలోని హనుమంతుగుండం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పరిధిలో ఉన్న కోటపాడు, కమ్మవారిపల్లె, లచ్చుం పల్లి, పెద్ద వెంతుర్ల, యర్రగుడి, హనుమంతుగుండం, నాగిశెట్టిపల్లి, ఉప్పలూరు, బి తాడిపత్రికి చెందిన గ్రామాలకు సహకార సమితి అవరణలో నేడు సమావేశం నిర్వహిస్తున్నట్లు సొసైటి సిఈవో తెలిపారు.

## ప్రధాని మోడీ పర్యటనను విజయవంతం చేద్దాం

**– టీడీపీ మండల కన్వీనర్ విజయభాస్కర్‌గౌడ్**

**దేవనకొండ, అక్టోబరు13, ప్రభాతవార్త;**




ఈనెల 16వ తేదీన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, సీఎం చంద్రబాబు నాయుడు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్‌కళ్యాణ్ జిల్లా పర్యటనకు వస్తున్న నేపథ్యంలో, పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని పర్యటనను విజయవంతం చేయాలని టీడీపీ మండల కన్వీనర్ విజయ భాస్కర్‌గౌడ్ పిలుపునిచ్చారు. సోమవారం ఆలూరు నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి వైకుంఠం జ్యోతి ఆదేశాల మేరకు దేవనకొండ మండలం నుంచి ప్రధానమంత్రి సభకు జన సమీకరణ గురించి కూటమి నాయకులు సమన్వయ సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ జీఎస్టీ తగ్గింపు సంస్కరణలపై ప్రధాని సభ ఉంటుందన్నారు. పెద్ద సంఖ్యలో మండలం నుంచి పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజలను సమీకరించి తరవెళ్లి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ కప్పట్రాళ్ల బొజ్జమ్మ, బీజేపీ ఆలూరు నియోజకవర్గ ఇన్‌చార్జి వెంకటరాముడు, మాజీ జెడ్పీటీసీ ఉచ్చీరప్ప, మాజీ ఎంపీపీ రామచంద్రనాయుడు, రామారావునాయుడు, మల్లికార్జునగౌడ్, మల్లెపల్ల రంగడు, మల్లయ్య, కాకర్ల శాంతికుమార్, గిడ్డయ్యగౌడ్, నాగరాజుగౌడ్, మాల ఒడ్లయ్య, జనసేన నాయకులు కటిక ఉచ్చీరప్ప, మాజీ సైనిక ఉద్యోగి రామాంజనేయులు, బీజేపీ మండల కన్వీనర్ కిరణ్‌కుమార్, బోడ రవికుమార్, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## రైతులు పప్పుశనగ విత్తనాలను సద్వినియోగం చేసుకోవాలి

**– రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ కప్పట్రాళ్ల బొజ్జమ్మ**

**దేవనకొండ, అక్టోబరు 13, ప్రభాతవార్త;**



ప్రభుత్వం సబ్సిడీ ద్వారా అందించే పప్పుశనగ విత్తనాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ కప్పట్రాళ్ల బొజ్జమ్మ అన్నారు. సోమవారం మండలకేంద్రమైన దేవనకొండలో ఏఓ ఉషారాణి ఆధ్వర్యంలో సబ్సిడీ పప్పుశనగ విత్తనాల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ కప్పట్రాళ్ల బొజ్జమ్మ రైతులకు పప్పుశనగ విత్తనాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ మాట్లాడుతూ పప్పుశనగ విత్తనాల పూర్తి ధర రూ.7800 ఉండగా, సబ్సిడీ రూ.1950 పోగా, రైతు వాటా రూ.5850 చెల్లించాల్సి ఉంటుందన్నారు. అర్హులైన ప్రతిరైతుకు పప్పుశనగ విత్తనాలను అందించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉందన్నారు. రబీ సీజన్ ప్రారంభమైన వెంటనే పప్పుశనగ విత్తన పంపిణీ చేపట్టిందన్నారు. కావాల్సిన రైతులు రైతుసేవా కేంద్రానికి వెళ్లి విత్తనాలను పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ఆలూరు నియోజకవర్గ ఇన్‌చార్జి వెంకటరాముడు, టీడీపీ మండల కన్వీనర్ విజయభాస్కర్‌గౌడ్, మాజీ ఎంపీపీ రామచంద్రనాయుడు, మాజీ జెడ్పీటీసీ ఉచ్చీరప్ప, రామారావునాయుడు, మల్లయ్య, మల్లికార్జునగౌడ్, గిడ్డయ్యగౌడ్, నాగరాజుగౌడ్, కాకర్ల శాంతికుమార్, మాల బండ్లయ్య, జనసేన నాయకులు కటిక ఉచ్చీరప్ప, మాజీ సైనిక ఉద్యోగి రామాంజనేయులు, బీజేపీ మండల కన్వీనర్ కిరణ్‌కుమార్, వ్యవసాయశాఖ ఏఈఓలు రంగన్న, అబ్దుల్‌సలాం, వీహెచ్ఏ హసీనా, రైతులు పాల్గొన్నారు.

## ప్రధాని బహిరంగ సభకు పాములపాడు నుండి 3 వేల మంది

**పాములపాడు, అక్టోబర్ 13, ప్రభాతవార్త:**

ఈనెల 16వ తేది ప్రధానమంత్రి నరేంద్ర మోడీ శ్రీశైలం కర్నూలు పర్యటనకు వస్తున్న నేపథ్యంలో ముందుగా శ్రీశైల దర్శనం అనంతరం కర్నూలులో జిఎస్టీపై నిర్వహించే భారీ బహిరంగసభకు దాదాపు 3 లక్షల మంది హాజరుకానున్నారు. అందులో భాగంగా పాములపాడు మండలం నుండి 3 వేల మందిని సభకు తరలించేందుకు ఎంపీడిఓ చంద్రశేఖర్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. పొదుపు మహిళలు, జాతీయ గ్రామీణ ఉపాధి శ్రామికులు, కూటమి నాయకులు ఈసభకు హాజరుకానున్నారు. మండలానికి 75 బస్సుల్లో దాదాపు 3 వేల మంది పొదుపు మహిళలు, శ్రామికులను తరలించేందుకు ఏర్పాట్లు ఎంపీడిఓ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో సమీక్ష నిర్వహించారు.

## ప్రభుత్వ పాఠశాలల రక్షణేధ్యేయంగా పనిచేయాలని

**– నూతన ఉపాధ్యాయులు యుటిఎఫ్**

**బనగానపల్లె, అక్టోబర్ 13,ప్రభాతవార్త:**




బనగానపల్లె మండలంలోని యూటిఎఫ్ శాఖ అధ్యక్షులు ఎం ప్రతాప్ అధ్వర్యంలో 2025 డిఎస్సీలో నూతనంగా ఎంపిక కాబడిన ఉపాధ్యాయుల స్వాగత కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్బంగా ముఖ్యఅతిధిగా విచ్చేసిన మండల విద్యాశాఖాధికారి స్వరూప మాట్లాడుతూ ఎంపిక కాబడిన ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేయాలని, విద్యార్థులకు ఇష్టమైన ఉపాధ్యాయులుగా మారి పిల్లలను ప్రభుత్వ బడుల్లో చదువుకునేందుకు ప్రొత్సహించాలని ఉపాధ్యాయ ఉద్యోగం నవ సమాజ నిర్మాణాన్ని తయారుచేసే బాధ్యత గల ఉద్యోగం అన్నారు. ప్రభుత్వ బడిలో ప్రభుత్వం కలిస్తున్న సదుపాయాలన్నింటిని పిల్లలకు తల్లిదండ్రులకు అవగాహన కల్పించి ప్రభుత్వ బడిపట్ల నమ్మకాన్ని అసక్తినికి కలిగించే బాధ్యత ఉపాధ్యాయులు తీసుకోవాలని కోరారు. అలాగే జిల్లా సహాధ్యక్షులు సత్యప్రకాష్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం కల్పించిన ఉచిత నిర్భంద విద్య హాక్కును అమలుచేస్తు విద్యార్థులకు శాస్త్రీయ ధృక్పదాన్ని కలిగించే బాధ్యత ఉపాధ్యాయులుగా మనమందరం తీసుకోవాలని విద్యార్థుల హక్కులు సంరక్షణ కోసం ఉపాధ్యాయులు కృషిచేయాలని మనమందరం ప్రభుత్వ బడిలోనే చదువుకుందాం, మన ఊరి బడి ఆకాంక్షలను, ఆశయాలను అక్షరరూపంలో తీర్చిదిద్ది జీవిత విలువలను క్రమశిక్షణను అలవర్చుకొని సమాజానికి బాధ్యత గల పౌరులుగా నడిపించే బాధ్యత తీసుకోవాలని ఆయన కోరారు. ఈకార్యక్రమంలో కె ఎం నాగరాజు, వై మనోహార్, ఎన్ సతీష్, గోపాల్, బి సుధాకర్, కృష్ణయ్య, వీర కుమార్‌ఎడ్డి, ఎ బాలరాజు, వై సుంకన్న, బి లక్ష్మీదేవి, జక్కుల విజయ, ఆగస్టిన్ పాల్గొన్నారు.

## 23న ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాబ్ మేళా

**బనగానపల్లె, అక్టోబర్ 13,ప్రభాతవార్త:**



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో బనగానపల్లెలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అక్టోబర్ 23న జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఎస్ లలిత, జిల్లా నైపుణ్యాభివృద్ధి సిబ్బంది సోమవారం జాబ్ మేళాకు సంబంధించిన పోస్టర్‌ను అవిస్కరించారు. జాబ్ మేళాకు 10 ప్రైవేట్ కంపెనీలు యాహబి మైన్స్, ఇన్నాపర, పివిటిఎల్టీడి టైటాన్ టివిటి లిమిటెడ్, యూఐఎన్‌డివోఎంఐ ఎం టాటా ఎలక్ట్రానిక్ మనోఫాక్చరింగ్ టివిటి లిమిటెడ్ యటోరోల్యాబ్, ఎస్‌బిఐ లైఫ్, యంగ్ ఇండియా, కుస్మాల అగ్రోటెక్ లీడ్, డైకిన్ ఇండియా, టివిల్టిలెడ్ మరియు జీర్ ఇస్ట్రాంక్షంకు చెందిన ప్రతినిధులు పాల్గొంటారని తెలిపారు. ఈజాబ్‌మేళాలో పాల్గొడానికి పదవతరగతి, ఐటిఐ, డిప్లొమో, ఇంటర్, డిగ్రీ, బిటెక్, ఎం ఫార్మసీ, పిజి పూర్తిచేసిన అభ్యర్థులు అర్హులన్నారు. జిల్లాలోని యువతి యువకులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇతర వివరాలకు 8688651650, 9705998056 నంబర్‌లకు లేదా నైపుణ్యం ఏపీజిఓఈఇన్‌ను సంప్రదించాలని తెలిపారు.

## ఉపాధ్యాయుల సేవలు మరిచిపోలేనివి

**– మార్కెట్ యార్డు డైరెక్టర్ దేవేంద్ర**

**మద్దికెర, అక్టోబరు13, ప్రభాతవార్త;**



మండల పరిధిలోని బసినేపల్లి గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయురాలు రాజేశ్వరి విద్యార్థులకు చేసిన సేవలు మరిచిపోలేనివని మార్కెట్‌యార్డు డైరెక్టర్ దేవేంద్ర, మాజీ మార్కెట్ యార్డు డైరెక్టర్ శ్రీనివాసులు అన్నారు. సోమవారం బదిలీపై వెళ్తున్న సందర్భంగా గ్రామ పెద్దలు, విద్యార్థుల సమక్షంలో రాజేశ్వరిని సన్మానించారు. బసినేపల్లి టీడీపీ పంచాయతీ అధ్యక్షుడు హరినాథ్‌గౌడ్, వాటర్‌మెన్ కాశీమప్ప, శేఖర్, ఐజాక్, లక్ష్మన్న, రవి, రామచంద్ర, విద్యాకమిటీ చైర్మన్ తిమ్మప్ప, రమాదేవి పాల్గొన్నారు.

## ఆలయ అభివృద్ధికి రూ.25 వేలు విరాళం

**బనగానపల్లె, అక్టోబర్ 13, ప్రభాతవార్త:**



మండలంలోని నందవరం గ్రామంలో వెలిసిన శ్రీచౌడేశ్వరీ అమ్మవారి దేవస్థానం అభివృద్ధికి నెల్లూరు జిల్లా రాచవారిపల్లి గ్రామవాస్తవ్యులు మోతూకురి వెంకటకృష్ణ వారి ధర్మపత్ని విష్ణుసహిత వారి కుటుంబ సభ్యులు ఆలయ అభివృద్ధికి రూ,25,116 చందాను అభివృద్ధి కమిటీ చైర్మన్ పివి కుమార్‌రెడ్డి సమక్షంలో ఆలయ అర్చక వేదపండితులకు అందజేశారు. దాతలకు ఆలయ మర్యాదలతో సత్కరించి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు.

## నూతన ఉపాధ్యాయులకు యూటీఎఫ్ నాయకులు స్వాగతం..

**– ఉచిత సామగ్రి పంపిణీ చేసిన యూటీఎఫ్ నాయకులు**

**మద్దికెర, అక్టోబరు13, ప్రభాతవార్త;**



మండలకేంద్రమైన మద్దికెరలో సోమవారం 22 మంది నూతన ఉపాధ్యాయులు బాధ్యతలు చేపట్టారు. వారికి యూటీఎఫ్ నాయకులు, ఎంఈఓ రంగస్వామి, మోహన్ చేతుల మీదుగా ఉచితంగా సామగ్రిని పంపిణీ చేశారు. ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యూటీఎఫ్) మద్దికెర మండల శాఖ ఆధ్వర్యంలో సర్వీస్ రిజిస్టర్ పుస్తకాలు, లీవ్ మాడ్యుల్స్, అన్ని రకాల జాయినింగ్ ఫార్మ్స్, మిఠాయిలు పంచి హార్ధిక శుభాకాంక్షలు తెలుపుతూ స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ నాయకులు ఎం.జి.నాగరాజు, ఎం.విశ్వనాథ్, తిమ్మయ్య, రంగన్న ఉన్నారు.

## మొబైల ఫోన్ స్టిక్కర్లు ఆవిష్కరణ

**దేవనకొండ, అక్టోబరు13, ప్రభాతవార్త;**



మండలకేంద్రమైన దేవనకొండలోని పార్టీ కార్యాలయ ఆవరణలో ఆలూరు నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి వైకుంఠం జ్యోతి, రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి వైకుంఠం శివప్రసాద్‌ల మొబైల్ ఫోన్ స్టిక్కర్లను రాష్ట్ర వాల్మీకి ఫెడరేషన్ చైర్మన్ కప్పట్రాళ్ల బొజ్జమ్మ, మండల కన్వీనర్ విజయభాస్కర్‌గౌడ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొబైల్ ఫోన్ స్టిక్కర్లను ఆవిష్కరించడం సంతోషంగా ఉందన్నారు. గ్రామస్థాయిలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రామచంద్రనాయుడు, మాజీ జెడ్పీటీసీ ఉచ్చీరప్ప, రామారావునాయుడు, మల్లికార్జునగౌడ్, రాజశేఖర్‌గౌడ్, శాంతికుమార్, గిడ్డయ్యగౌడ్, చిన్న వెంకప్ప, రాజు, జాన్సన్‌బాబు, వీరయ్య, కౌలుట్ల పాల్గొన్నారు.

## మండలానికి 93 మంది నూతన ఉపాధ్యాయులు

**మంత్రాలయం, అక్టోబరు13, ప్రభాతవార్త;**



మండలంలో 93 మంది నూతన ఉపాధ్యాయులు విధుల్లోకి చేరినట్లు ఎంఈఓ రాఘన్న సోమవారం తెలిపారు. ఇందులో 7 మంది ఉపాధ్యాయులు వగరూరు ఎంపీపీఎస్ పాఠశాలకు, 77 మంది తెలుగు ఎస్‌జీటీలు, 16 మంది ఉర్దు ఎస్జీటీలు విధుల్లో చేరారన్నారు.వారిద్వారా మండలంలో ఏకోపాధ్యాయ పాఠశాలలను భర్తీ చేశామని,విద్యార్థులకు నాణ్యమైన విద్య అందేలా చర్యలు తీసుకుంటామన్నారు.

## పగిడ్యాల మండలంలో 14మంది టీచర్లు విదులలో చేరారు

**పగిడ్యాల, అక్టోబరు 13, ప్రభాతవార్త :**




రాష్ట్రప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 2025 డిఎస్సీలో ఎంపికైన ఉపాధ్యాయులకు వారం రోజులు ప్రత్యేకంగా శిక్షణ ఇచ్చారు. అనంతరం సోమవారం టిజిటిలు, స్కూల్ అసిస్టెంట్ పిజికల్ ఎడ్యుకేషన్ (పిడి)లు ఎస్‌జిటిలు నియామక పత్రాలతో మండల విద్యాశాఖ కార్యాలయం చేరుకుని ఎంఈఓలకు అందజేశారు. అనంతరం వారికి నియమించిన పాఠశాలలలో ప్రధానోపాధ్యాయులకు సంబంధించిన దృవపత్రాలను అందజేసి విదులలో చేరినట్లు మండల విద్యాశాఖ అధికారులు పి.సుభాన్, యర్రం మురళీమోహన్‌రెడ్డిలు తెలిపారు. పగిడ్యాల జెడ్పీపాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ పిజికల్ ఎడ్యుకేషన్ (పిడి) మల్లెపోగు సుధాకర్, పి.ముచ్చుమర్రి జెడ్పీపాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ పిజికల్ ఎడ్యుకేషన్ (పిడి) శెట్టి లక్ష్మికుమారి, ప్రాకోట జెడ్పీపాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ పిజికల్ ఎడ్యుకేషన్ (పిడి) కుర్వ నాగలింగము విదుల్లో చేశారు. అదేవిధంగా ఎస్‌జిటీలు ఎంపిపిఎస్ కె.ముచ్చుమర్రిలో గుద్దేటి నందిని, ఎంపిపిఎస్ సంకిరేణిపల్లెలో దాసరి బాలచెన్నమ్మ, ఎంపిపిఎస్ వనములపాడులో ఎస్.మనీష, ఎంపిపిఎస్ ఎం.గణపురంలో దూదేకుల ప్రవీణ్‌కుమార్, ఎంపిపిఎస్ బీరవోలులో పింజరి చాంద్‌బీ, ఎంపిపిఎస్ (స్పెషల్) ప్రాతకోట కురుకుంద సుచిత్ర, ఎంపిపిఎస్ లక్ష్మాపురం సుంకేసుల జోష్ణ విదుల్లో చేరారు. ఎపి పగిడ్యాల మోడల్‌స్కూల్‌లో టిజిటీలు ఎం.నాగవిశ్వేశ్వరయ్య (తెలుగు) ఆఫ్రీన్ అన్శ్యాన్ (ఇంగ్లీషు) జి.శివకృష్ణ (తెలుగు) డి.శ్రీచందన (సైన్స్) విదులలో చేరారు. ఎపి పగిడ్యాల మోడల్‌స్కూల్‌లో విదుల్లో చేరిన టిజిటీలను మండల విద్యాశాఖాధికారులు పి.సుభాన్, యర్రం, మురళీమోహన్‌రెడ్డి, ప్రిన్సిపాల్ మల్లికార్జునరెడ్డి, స్కూల్ కాంప్లెక్సచైర్మెన్ కె.మధుసూధనరావు



## పగిడ్యాల జెడ్పీపాఠశాలలో పీడిగా విదుల్లో చేరిన పూర్వపు విద్యార్థి

**పగిడ్యాల, అక్టోబరు 13,ప్రభాతవార్త :**



రాష్ట్రప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 2025 మెగా డిఎస్సీలో ఎంపికైనా ఉపాధ్యాయులు నియామక పత్రాలతో సోమవారం పగిడ్యాల మండలం లోని ఆయాపాఠశాలలో విదులలో చేరారు. పగిడ్యాల జెడ్పీపాఠశాలలో విద్యను అభ్యషించిన పూర్వపు విద్యార్థి అదేపాఠశాలలో మల్లె పోగు సుధాకర్ స్కూల్ అసిస్టంట్ పిజికల్ ఎడుకేషన్ (పిడి) గా విదుల్లో చేరారు. యాదృచ్ఛికంగా విద్యను అభ్యషించిన పాఠశాలలో విద్యను భోధించిన గురువు ప్రధానోపాధ్యాయులు కె.మధుసూధనరావు సమక్ష్యంలో స్కూల్ అసిస్టెంట్ ఫిజికల్ ఎడ్యుకేషన్ (పిడి) గా విదుల్లో చేరడం జీవితంలో తీపిగుర్తుగా మిగిలిపోనుంది. గురువలను మరిచిపోకుండా ఉద్యోగంలో చేరిన వెంటనే హెచ్‌ఎం మధుసూధనరావు, క్రీడాశ్రీ పీతాంబరెడ్డి లకు దుశ్శాలువాలు కప్పి పూలమాలలలో ఘనంగా సన్మానం చేసి తన గురుభక్తిని మల్లెపోగు సుధాకర్ చాటుకోన్నారు. సన్మానం కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృంద పాల్గొని కొత్తగా విదుల్లో చేరిన స్కూల్ అసిస్టెంట్ పిజికల్ ఎడ్యుకేషన్ మల్లెపోగు సుధాకర్‌ను అభినందించారు.



## హాలహర్వికి 54 మంది ఉపాధ్యాయుల నియామకం

**– ఎంఈఓ శ్రీనివాస్‌రెడ్డి**

**హాలహర్వి, అక్టోబరు13, ప్రభాతవార్త ;**




హాలహర్వి మండలానికి కొత్తగా 54 మంది ఉపాధ్యాయులను జిల్లా అధికారులు నియమించినట్లు ఎంఈఓ శ్రీనివాస్‌రెడ్డి సోమవారం విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డీఎస్సీ ద్వారా ఎంపికైన కొత్త ఉపాధ్యాయులు ఆయా గ్రామాల్లోని పాఠశాలల్లో బాధ్యతలు చేపట్టినట్లు ఆయన తెలిపారు. హాలహర్వి మండలానికి 100 మంది ఉపాధ్యాఉలను నియమించాలని జిల్లా అధికారులకు ప్రతిపాదనలు పంపగా, ప్రస్తుతం హాలహర్వి మండలానికి 54 మంది ఉపాధ్యాయులను నియమించినట్లు తెలిపారు. మండలంలో ఇంకా 46 ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. కొత్తగా బాధ్యతలు చేపట్టిన ఉపాధ్యాయులు అంకితభావంతో విధులు నిర్వహించాలని తెలిపారు. విద్యార్థులకు అర్థమయ్యేరీతిలో నాణ్యమైన విద్యను బోధించాలని సూచించారు.

## రాష్ట్రస్థాయి హాకీ పోటీలకు జూనియర్ కళాశాల విద్యార్థి ఎంపిక

**నందికొట్కూరు, అక్టోబరు 13, ప్రభాతవార్త :**



రాష్ట్రస్థాయి హాకీ పోటీలకు స్తానిక ప్రభుత్వ జూనియర్ విద్యార్థి ఎం.లక్ష్మినరసింహా ఎంపిక అయినట్లు కళాశాల పీ.డి.రియాజ్ వుద్దీన్ తెలిపారు. ఈ నెల 11వ తేదీన కర్నూలు స్టేడియంలో స్కూల్ గేమ్స్ అండర్-19 ఉమ్మడి కర్నూలు జిల్లా హాకీ సెలెక్షన్‌లో నిర్వహించారు. ఈ పోటీలలో నందికొట్కూరులో ఇంటర్ రెండవ సంవత్సరం మీట్ గ్రూపులో చదువుతున్న ఎం.లక్ష్మినరసింహా విశేష ప్రతిభ కనపరిచి ఉమ్మడి కర్నూలు జిల్లా ఎంపిక అయ్యాడు. ఈ నెలలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొంటాడని తెలిపారు.రాష్ట్రస్థాయికి ఎంపిక అయిన క్రీడాకారుడుని కళాశాల ప్రిన్సిపాల్ బి.రఘురామచార్యులు అభినంధిస్తు రాష్ట్రస్థాయిలో మంచి ప్రతిభ కనపరిచి జాతీయ స్థాయిలో రాణించాలన్నారు. అధ్యాపకులు సురేష్‌బాబు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులకు సిపిఆర్‌పై అవగాహన సదస్సు

**కర్నూలు విద్య, అక్టోబర్ 13, ప్రభాతవార్త:**




క్లస్టర్‌యూనివర్శిటి పరిధిలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటి కర్నూలు జిల్లా విభాగం వారు కళాశాల విద్యార్థులకు సిపిఆర్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ ఎం ఇందిరాశాంతి అధ్యక్షతన ఎన్‌సిసి విభాగం, కామర్స్ విభాగం అధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో విశ్వభారతి మెడికల్ కళాశాల ఈఎన్‌టి డిపార్టుమెంట్ ప్రొఫెసర్ మహేంద్రకుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్తులకు సిపిఆర్ గురించి పలు విషయాలు వివరించారు. సిపిఆర్ ఎలా చేయాలని, ఎలా చేయకూడదు చేసే పద్దతులు ఏవరికి చేయాలి మొదలైన అంశాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థులతో నమూనా ఉపయోగించి ప్రత్యక్షంగా ఏవిధంగా చేయాలో నేర్పించారు. ఈకార్యక్రమంలో ఇండియన్ రెడ్‌క్రాస్ జిల్లా కోఆర్డినేటర్ రమేష్‌బాబు, రెడ్ క్రాస్ ఫ్యాకల్టీ సభ్యులు మదన్‌మోహన్, వైస్ ప్రిన్సిపాల్ ఏ సత్యనారాయణ, ఎన్‌సిసి, ఎఎన్ఓ డాక్టర్ కామిల్లీ నాయక్, డాక్టర్ డి నాగన్న, డా.వి వింధ్యవాసినిదేవి, ఎ వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ మద్యంకు వ్యతిరేకంగా.. పోరు బాట పట్టిన వైసీపీ..!

– నకిలీ మద్యంపై నిఘు తేల్చడంలో విఫలమైన కూటమి ప్రభుత్వం
– అనుమతి కేంద్రాలల్లోనే నకిలీ మద్యం అమ్మకాలు




**కోడుమూరు, అక్టోబర్ 13, ప్రభాతవార్త :** రాష్ట్రంలో నకిలీ మద్యం,బెల్టు షాపుల నిర్వహణల కు వ్యతిరేకంగా రాష్ట్ర వ్యాప్తంగా వైసీపీ చేపట్టిన పోరు బాటను కోడుమూరులో నియోజకవర్గ స్థాయిలో వైసీపీ పార్టీ చేపట్టింది. సోమవారం స్థానిక వైసీపీ పార్టీ కార్యాలయం నుంచి కోడుమూరు ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ వరకు శ్రేణులు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో వైసీపీ శ్రేణులంతా కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద పెట్టున నినాదాలు చేశారు. నకిలీ మద్యం తయారీ అంతా ప్రభుత్వ అండదండలతోనే సాగిందని వైసీపీ శ్రేణులంతా ప్రభుత్వ వైఖరిపై తీవ్ర స్థాయిలో ఎండగట్టారు. నకిలీ మద్యం తయారీ గుట్టురట్టైనా ఇంత వరకు ఆ శాఖ మంత్రి నైతిక బాధ్యత వహించి రాజీనామా చేయకపోవడం సిగ్గుచేటన్నారు. ప్రభుత్వ అండదండలతోనే తంబలపల్లె నియోజకవర్గంలో అక్రమ మద్యం తయారీ స్కాం బట్టబలైందని, ఈ కేసును సిబిఐకి అప్పగించాలని వైసీపీ శ్రేణులు డిమాండ్ చేశారు. అనంతరం స్థానిక ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ చేరుకున్న వైసీపీ శ్రేణులు అరగంట పాటు ధర్నా చేశారు. ఈ సందర్భంగా ధర్నానుద్దేశించి వైసీపీ నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వ అనుమతి కేంద్రాలల్లోనే నకిలీ అక్రమ మద్యంను విక్రయిస్తున్నారని, ఆ మందు ఎక్కడ నుంచి వస్తుందో అన్న విషయంపై ఎక్సైజ్ అధికారుల తనిఖీలు లేవన్నారు. అంతే గాక ఊరూరా వెలసిన బెల్టు షాపులల్లో కూడా నకిలీ మద్యం విక్రయాలు జరుగుతున్నాయన్నారు. ఇలా నకిలీ మద్యం తాగిన మద్యం ప్రియల ఆరోగ్యాలు దెబ్బతింటున్నాయన్నారు. ఇప్పటికే నకిలీ మద్యం తాగి మద్యం ప్రియులు ప్రాణాలు పోగొట్టుకున్న సందర్భాలున్నాయన్నారు. ఇప్పటికైనా స్థానిక ఎక్సైజ్ అధికారులు మద్యం దుకాణాలపై ప్రతి రోజు తనిఖీ చేయాలని, అంతే గాక అనుమతి కేంద్రంలో విక్రయించే మద్యంపై కూడా నిఘా ఉంచాలని డిమాండ్ చేశారు. అనంతరం బెల్టు షాపులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ వైసీపీ నాయకులు ఎక్సైజ్ అధికారులకు వినతి పత్రంను అందజేశారు. కోడుమూరు వైసీపీ నాయకులు ఆది మూలపు సతీష్, బరుసు రఘునాథ్‌రెడ్డి, జీతూరి ప్రవీణ్ కుమార్, బి.రమేష్ నాయుడు, క్రిష్ణారెడ్డి, లాయర్ ప్రభాకర్, రవికుమార్‌రెడ్డి, సాజిత్, రాఘవేంద్ర, మాదులు, లింగమూర్తి, హనుమంతు, ఏకాంబరం, వెంకటగిరి వేనుగోపాల్‌రెడ్డి, శ్రీను పాల్గొన్నారు.

## వైద్యులు లేక ఆయుర్వేద ఆసుపత్రిలో రోగులకు ఇబ్బందులు

– గత రెండువారాల నుండి మందుల కోసం రోగుల ప్రదర్శనలు



**పాములపాడు, అక్టోబర్ 13, ప్రభాతవార్త:** పాములపాడు ఆయుర్వేద వైద్యశాలలో గత రెండు వారాలుగా డాక్టర్ రాకపోవడంతో ఆయుర్వేద మందులు వాడే రోగులు ప్రతిరోజు వైద్యశాలకు వచ్చి మందుల కోసం పడిగాపులు కాస్తున్నారు. డాక్టర్లు వస్తారని ప్రతిరోజు వైద్యశాలకు ప్రదర్శనలు చేస్తున్నారు. గత కొంత కాలంగా ఆయుర్వేద మందులు వాడుతున్నవారు డాక్టర్ రాకపోవడంతో పూర్తి ఇబ్బందులు ఎదుర్కొని అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఉన్నతాధికారులు స్పందించి ఆయుర్వేద డాక్టర్ వైద్యశాలకు వచ్చి సేవలు అందించేవిధంగా చర్యలు తీసుకోవాలని రోగులు కోరుతున్నారు. ఈవిషయంపై డాక్టర్ సావిత్రిని వివరణ కోరగా అలోపతి డాక్టర్లు సమ్మెలో ఉన్నందున పగిడ్యాల మండలం ప్రాతకోట ప్రాథమిక ఆరోగ్యకేంద్రానికి ఈనెల 1 నుండి డిప్యూటేషన్ వేశారని మరో వారం రోజుల్లో యధావిధిగా పాములపాడు వైద్యశాలకు విధులకు హాజరవుతానని తెలిపారు.

**15 రోజులుగా డాక్టర్ రావడం లేదు – నాగేశ్వర్‌రెడ్డి :** 15 రోజులుగా ఆయుర్వేద డాక్టర్ వైద్యశాలకు రావడం లేదని పాములపాడు గ్రామస్థులు నాగేశ్వర్‌రెడ్డి వాపోయారు. ఆయుర్వేద మందులకు అలవాటు పడ్డ మేం డాక్టర్ లేకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తీవ్ర అవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా డాక్టర్ వైద్యశాలకు వచ్చేవిధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.

## లాయర్ దుర్గం నీలకంఠేశ్వరెడ్డి మృతికి మాజీ జెడ్పీటిసి పుల్యాల నాగిరెడ్డి సంతాపం

**పగిడ్యాల, అక్టోబరు 13,ప్రభాతవార్త :** పగిడ్యాల మండలం బీరవోలుకు చెందిన లాయర్ దుర్గం నీలకంఠేశ్వరెడ్డి (42) అనారోగ్యంతో మృతి చెందారు. మృతి చెందిన సమాచారం తెలియడంతో బీరవోలులో విషాదచాయలు అలుముకున్నాయి. దుర్గం నీలకంఠేశ్వరెడ్డి మృతి చెందిన సమాచాం తెలియడంతో మాజీ జెడ్పీటిసి వైకాపా మండల అధ్యక్షులు పుల్యాల నాగిరెడ్డి సోమవారం భౌతికకాయం సందర్శించి పూలమాలలు వేసిన నివాళ్లుఅర్పించారు. బీరవోలు విశ్రాంత విఆర్ఓ దుర్భం రామసుబ్బారెడ్డి కుమారుడు లాయర్ దుర్గం నీలకంఠేశ్వరెడ్డి మృతికి సంతాపంతోపాటు ఆయన కుటుంబసభ్యులకు తమ ప్రగాఢసానుభూతి తెలిపారు. జయరాఘవనాయుడు, దుర్గం స్వామిరెడ్డి, బోగేశ్వరెడ్డి, వీరారెడ్డి, సుంకన్న, శ్రీనివాసరెడ్డి, పాల్గొన్నారు. దుర్గం నీలకంఠేశ్వరెడ్డి అంతిమయాత్రలో కుటుంబసభ్యులు, బందుమిత్రులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రధాని పర్యటనను విజయవంతం చేయండి



**రుద్రవరం, అక్టోబర్ 13, ప్రభాతవార్త:** ఈనెల 16వ తేదిన శ్రీశైలం మరియు కర్నూలుకు మనదేశ ప్రధాన మంత్రి నరేంద్రమోడీ విచ్చేస్తున్న సందర్భంగా ఆయన సభను విజయవంతం చేయాలని ఎంపీడిఓ భాగ్యలక్ష్మీ అన్నారు. సోమవారం మండల కేంద్రం లోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపీడిఓ భాగ్యలక్ష్మీ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఆమె మాట్లాడుతూ ప్రధాని నరేంద్రమోడీ కర్నూలు భారీ బహిరంగ సభను ఏర్పాటు చేస్తున్న సందర్భంగా వెలుగు సిబ్బంది, ఎన్ఆర్ఈజిఎస్ సిబ్బంది, అగ్రికల్చర్ సిబ్బంది, పంచాయితీ కార్యదర్శులకు ప్రధాని సభను విజయవంతం చేయాలని పేర్కొన్నారు. ఏవో సుబ్రమణ్యం, సీనియర్ అసిస్టెంట్ షడ్రక్ బాబు, జూనియర్ అసిస్టెంట్ హరికిషన్ పాల్గొన్నారు.

## కాళహస్తిలో శిక్షణ అనంతరం విదులు చేపట్టిన ఎంపిడిఓ సుమిత్రమ్మ



**పగిడ్యాల, అక్టోబరు 13, ప్రభాతవార్త :** పగిడ్యాల ఎంపిడిఓ సుమిత్రమ్మ కాళహస్తిలో నెలరోజుల పాటు శిక్షణ పొందిన అనంతరం సోమవారం విదులు చేపట్టారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ ఎంపిడిఓల విదివిధానాలతోపాటు 76అంశాలపైన శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. గ్రామీణాభివృద్ది చెందాలంటే అన్నిశాఖల సమన్వయం ఎంతో అవసరమని, వివిధశాఖల అధికారులు ప్రజాప్రతినిధులతో ఏవిదంగా మాట్లాడాలి గ్రామీణాభివృద్ది లో వాళ్లను ఏవిధంగా భాగస్వామ్యు చేయాలనే విషయాలను ఎంతో వివరంగా అర్థమయ్యేలాగ శిక్షణ ఇవ్వడం జరిగిందనీ ఎంపిడిఓ సుమి త్రమ్మ తెలిపారు.

## ప్రధాని నరేంద్ర మోఢీ పర్యటనను విజయవంతం చేద్దాం



**కొత్తపల్లె, అక్టోబర్ 13, ప్రభాతవార్త:** ఈనెల 16వ తేది భారత ప్రధాని నరేంద్రమోడీ పర్యటనను విజయవంతం చేద్దామని టీడీపీ మండల కన్వీనర్ లింగస్వామి గౌడ్, క్లస్టర్ ఇంచార్జీ నారపురెడ్డి కోరారు. వారు సోమవారం మండల కేంద్రం కొత్తపలి ఎంపీడిఓ కార్యాలయంలో ఎంపీడిఓ మేరీ ఆధ్వర్యంలో అయాశాఖల అధికారులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీశైల శైవక్షేత్రానికి భారత ప్రధాని మంత్రి రావడం రాయలసీమ అభివృద్ధికి ఆయన పర్యటన ఎంతో ఉపయోగపడుతుందన్నారు. శ్రీశైల భ్రమరాంబ మల్లిఖార్జునస్వామి వార్లకు ప్రధాని నరేంద్రమోడీ ప్రత్యేక పూజలు దర్శనం అనంతరం పాణ్యం నియోజకవర్గం ఓర్వకల్లు మండలం నన్నూరు వద్ద ఏర్పాటుచేసిన భారీ బహిరంగ సభలో జీఎస్టి సంస్కరణతో ప్రజలకు లబ్దిచేకూరే అంశం జిల్లా సమగ్రాభివృద్ధిపై ప్రధాని ప్రసంగించనున్నారని వారు తెలిపారు. అధిక సంఖ్యలో వచ్చి భారత ప్రధాని నరేంద్రమోడీ పర్యటనను విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో సొసైటి చైర్మన్ నాగేశ్వర్‌రావు యాదవ్, ఏపీఎం పుల్లయ్య, ఉపాధిహామి ఏపీవో విమలమ్మ, వ్యవసాయ అధికారి అమిరున్నిసా బేగంలు పాల్గొన్నారు.

## మోదీ సభను విజయవంతం చేద్దాం



**హాలహర్వి, అక్టోబరు 13, ప్రభాతవార్త;** ఈనెల 16న కర్నూలులో జరిగే ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ సభను విజయవంతం చేద్దామని ఎంపీడీఓ వరలక్ష్మి అన్నారు. సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ప్రధాన మంత్రి మోడీ సభపై అధికారులతో సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ ప్రధాన మంత్రి మోదీ సభకు ప్రజలను తరలించేందుకు హాలహర్వి మండలానికి 20 ఆర్టీసీ బస్సులను కేటాయించినట్లు తెలిపారు. మండలంలోని చింతకుంట, గూళ్యం, హాలహర్వి తదితర గ్రామాల నుంచి ప్రధానమంత్రి మోదీ సభకు వెళ్లేలా ప్రజలను చైతన్యవంతులను చేయాలని ఆదేశించారు. ప్రధానమంత్రి సభకు వెళ్లే వారికి భోజనం, తాగునీరు తదితర సదుపాయాలు కల్పించేందుకు ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఈఓపీఆర్డీ నాగరాజు, పంచాయతీ కార్యదర్శులు శ్రీనివాసులు, ఓం ప్రకాష్, రామాంజనేయులు పాల్గొన్నారు.

## 15న మండల సర్వసభ్య సమావేశం



**హొళగుంద, అక్టోబరు13, ప్రభాతవార్త;** ఈనెల 15వ తేదీన మండల సర్వసభ్య సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ విజయలలిత తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం ఆమె మాట్లాడుతూ హొళగుందలోని ఎంపీడీఓ కార్యాలయంలో సర్వసభ్య సమావేశాన్ని ఎంపీపీ నూర్జహాన్ అధ్యక్షతన జరుగుతుందన్నారు. ఈ సమావేశానికి మండలంలోని ప్రజాప్రతినిధులు, అన్నిశాఖల అధికారులు తప్పక హాజరుకావాలన్నారు.

## కొలిమిగుండ్ల మండలంలోని ట్రాక్టర్ల ఓనర్లకు కౌన్సిలింగ్



**కొలిమిగుండ్ల, అక్టోబర్ 13, ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండల కేంద్రంలోని అన్నిగ్రామాల ట్రాక్టర్ ఓనర్లను సోమవారం పోలీస్‌స్టేషన్ వద్దకు పిలిపించి ఈసమావేశంలో ట్రాక్టర్లు నడుపుతున్నవారు తప్పకుండా డ్రైవింగ్ లైసెన్సు కలిగి ఉండా లని, ట్రాక్టర్లకు ఇన్సురెన్సు ఉండాలని, డ్రైవర్లు రోడ్లపై జాగ్రత్తగా ట్రాక్టర్లు నడుపుతూ ప్రమాదాలు జరగకుండా చూసుకోవాల్సిన బాధ్యత డ్రైవర్లపై ఉందని మరియు ట్రాక్టర్లకు అధికలోడు వేయరాదని ట్రాక్టర్ల రికార్డులు సక్రమంగా ఉంచుకోవాలని కొలిమిగుండ్ల సిఐ రమేష్‌బాబు సూచనలు, సలహాలు తెలిపారు.

## నూతన ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేయాలి



**హొళగుంద, అక్టోబరు13, ప్రభాతవార్త ;** నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఉపాధ్యాయులు అంకితభావంతో విధులు నిర్వర్తించాలని ఎంఈఓ సుధారాణి, కబీర్‌సాబ్ అన్నారు. సోమవారం హొళగుంద ఎమ్మార్సీ కార్యాలయంలో మెగా డీఎస్సీ ద్వారా ఎంపికైన 164 మంది నూతన ఉపాధ్యాయులు జాయినింగ్ రిపోర్టును ఎంఈఓలకు అందజేశారు. ఎంఈఓలు మాట్లాడుతూ ఆయా పాఠశాలల్లో బాధ్యతలు చేపట్టిన ఉపాధ్యాయులు విధుల పట్ల నిర్లక్ష్యం వహించకుండా పాఠశాలల సమయవేళలకు సక్రమంగా హాజరై విద్యార్థుల విద్యాభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. రిటైర్డ్ ఉపాధ్యాయుడు సిద్ధప్ప, సీఆర్‌పీ లక్ష్మప్ప, పంపాపతి, రేణుక పాల్గొన్నారు.

## రూ. 10లక్షల ఎం.పి.నిధులతో బస్టాండులో వాటర్ ప్లాంట్



**నందికొట్కూరు, అక్టోబరు 13, ప్రభాతవార్త :** పట్టణంలోని ఆర్టీసి బస్టాండులో ప్రయాణికుల స్వచ్ఛమైన మినరల్ వాటర్ అందించేందుకు రూ.10లక్షల ఎం.పి. నిధులతో నిర్మించే వాటర్ ప్లాంట్ నిర్మాణానికి మున్సిపల్ చైర్మన్ సోమవారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ప్రజల ఆరోగ్యం దృష్ట్యా శుద్దమైన నీటి సరఫరా అందించడానికి నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు బైరెడ్డి శబరి ప్రత్యేక నిధులు కేటాయించడంతో పాటు ప్రజలకు మౌలిక సదుపాయాలు అందించడమే ధ్యేయంగా ఎం.పి. కృషిచేస్తున్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు పి.చాంద్‌బాష, లాలుప్రసాద్, టిడిపి నాయకులు సత్యనారాయణ, వి.ఆర్.శ్రీను, గుణశేఖర్‌రెడ్డి, పుల్లారెడ్డి, నాగేశ్వరరావు, ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు.

## నకిలీ మద్యం పాలసీ సూత్రదారులను అరెస్టు చేయాలి



**నందికొట్కూరు, అక్టోబరు 13, ప్రభాతవార్త :** నకిలీ మద్యం తయారీ వెనుక ఉన్న బడాబాబులను వెంటనే అరెస్టు చేసి కేసులను నమోదు చేయాలని వైయస్సీర్సీపి సమన్వయకర్త డా.దారా సుధీర్ డిమాండ్ చేశారు. సోమవారం పార్టీ ఆదేశాల మేరకు నకిలీ మద్యం విధానంపై స్థానిక పార్టీ కార్యాలయం నుండి భారీ ర్యాలీగా బయలుదేరి పటేల్ విగ్రహానికి,డా.బి.ఆర్.అంబేద్కర్,పొట్టి శ్రీరాములు విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళీలు అర్పించారు. స్థానిక ప్రోహిబిషన్ మరియు ఎక్సైజ్ స్టేషన్ వద్ద బైఠాయించి నిరసన తెలిపారు. ఆయన మాట్లాడుతు రాష్ట్ర ముఖ్యమంత్రి నకిలీ మద్యం తయారీని ప్రోత్సాహిసున్నారని దీంతో ఎంతో మంది బలి అయ్యారని, నకిలీ తయారీ వెనుక టిడిపి ఎం.పి.లు, ఎమ్మెల్యేలు, మంత్రులు సైతం ఉన్నారని ఇలాంటి బడాబాబులను వెంటనే కటకటాలలో పెట్టాలన్నారు. ఎక్సైజ్ ఎస్పై జఫరుల్లాకు వినతి పత్రం అందజేశారు. జడ్పీటిసిలు పుల్యాల దివ్య, ఖలీలున్నిసాబేగం,యుగంధర్‌రెడ్డి, వైకాపా సర్పంచులు, ఎం.పి.టి.సి.లు, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పేదల వైద్యానికి చెక్ పెడుతున్న ప్రభుత్వం




**కర్నూలు, అక్టోబర్ 13, ప్రభాతవార్త ప్రతినిధి :** పేదలు ప్రైవేట్ వైద్యానికి నోచుకోకుండా ప్రైవేట్ ఆస్పత్రులకు ఆరోగ్యశ్రీ పెండింగ్ బిల్లులు ఇవ్వకుండా పేదల వైద్యానికి ప్రభుత్వం చెక్ పెడుతుందని, రాష్ట్రవ్యాప్తంగా ప్రైవేట్ హాస్పిటల్స్ కి రావలసిన ఆరోగ్యశ్రీ పెండింగ్ నిధులు 2 వేల 700 కోట్ల రూపాయలు వెంటనే విడుదల చేయాలని ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కె శ్రీనివాసులు డిమాండ్ చేశారు సోమవారం నాడు స్థానిక సిఆర్ భవన్ నందు ఏఐవైఎఫ్ నగర అధ్యక్ష కార్యదర్శులు నాగరాజు బిసన్న లో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాసులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్య శ్రీ ప్రచార ఆర్భాటం తప్ప, ఆచరణలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అందుకు ఉదాహరణ ఆరోగ్యశ్రీ కింద నెట్ వర్క్ హాస్పిటల్ కి పెండింగ్ బిల్లు ఇవ్వకపోవడం అన్నారు. దీనివల్ల హాస్పిటల్ యాజమాన్యాలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదురు కోవడమే కాకుండా అనేక పర్యాయాలు కూటమి ప్రభుత్వానికి వారి బాధలు తెలియజేసిన, పెండింగ్ బిల్లులు విడుదల చేయకపోవడంతో హాస్పిటల్ యాజమాన్యాలు అక్టోబర్ 10వ తేదీ నుండి ఆరోగ్యశ్రీ సేవలు నిలిపివేశారని దీనివల్ల సామాన్య మధ్యతరగతి ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని వారు తెలిపారు. వారు ఆరోగ్యశ్రీ సేవలు నిలిపివేయడంతో రాష్ట్రంలో అత్యవసర వైద్యం అందక ఏ ఒక్కరి ప్రాణాలు పోయినా దానికి రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించవలసి ఉంటుందని వారు హెచ్చరించారు. ఏవైఎఫ్ నాయకులు కుమారు, రాజేంద్రలు పాల్గొన్నారు

## జీవో నెం.99ని రద్దు చేయాలి



**ఆస్పరి, అక్టోబరు 13, ప్రభాతవార్త:** జీవో నెం.99ని వెంటనే రద్దు చేయాలని సిఐటియు మండల కార్యదర్శి రామాంజనేయులు డిమాండ్ చేశారు. సోమవారం సమ్మెలో ఉన్న డాక్టర్లకు మద్దతుగా సిఐటియు ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణంలో ఏఎన్ఎం.ఆశా వర్కర్లు ధర్నా చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు సీనియర్ డాక్టర్లకు ప్రమోషన్లు, ట్రైబల్ ఏరియాలో పని చేస్తున్న డాక్టర్లకు 104 అంబులెన్స్ ఇవ్వాలన్నారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనకు పూనుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్లు వసంతమ్మ, బాష, ఏఎన్ఎంలు సంధ్యారాణి, సత్యమ్మ, రుద్రమ్మ, వసుంధర, శకుంతల తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులపై దాడి చేసిన లెక్కల మాస్టర్‌ను సస్పెండ్ చేయాలి




**పత్తికొండ, అక్టోబరు 13, ప్రభాతవార్త :** స్థానిక ప్రభుత్వ బాలుర పాఠశాలలో ఆరవ తరగతి చదువుతున్న జశ్వంత్, వంశీలను విచ్చణారహితంగా చితక బాధిన గణిత ఉపాధ్యాయుడు సురేష్‌కుమార్‌ను వెంటనే సస్పెండ్ చేయాలని ఎబివిపి నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం పాఠశాల వద్ద ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఎబివిపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆవుల పవన్ కళ్యాణ్, భాగ్ కన్వీనర్ అశోక్ మాట్లాడుతు విద్యార్థులకు సక్రమైన పద్ధతిలో విద్యాబుద్దులు నేర్పాలని అంతే కాకుండా పశువులను భాధినట్టు భాధడం విచారకరమని గతంలో కూడా ఆయన మీద అనేక ఆరోపణలు వచ్చాయని అయిన సంభందిత అధికారులు ఉదాసీనంగా వ్యవహారించడంతో మానసిక పరిస్థితి సరిగా లేదనే నెపంతో లెక్కల మాస్టర్ విద్యార్థులను చిత్రహింసలకు గురి చేస్తున్నాడని వెంటనే చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఇంత వరకు హెచ్ఎం సురేష్‌కుమార్ మాస్టర్‌పై ఎలాంటి చర్య తీసుకోక పోవడంపై జిల్లా విద్యాశాఖ అధికారి స్పంధించి వెంటనే విచారణ జరపాలని లేని పక్షంలో డిఈఓ ఆఫీసు ముట్టడిస్తామని ఎబివిపి నాయకులు హెచ్చరించారు. అనంతరం తహాసిల్దార్ హుసేన్‌సాహెబ్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎబివిపి కార్యకర్తలు అరవింద్, విష్ణు, శివ, ఉదయ్ పాల్గొన్నారు.

## మండలానికి మంచి పేరు తీసుకుని రావాలి..



**ప్యాపిలి, అక్టోబర్ 13, ప్రభాతవార్త :** మెగా డీఎస్సీ ద్వారా ఎన్నికై మండలంలోని వివిధ పాఠశాలలకు వచ్చిన ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు బాగా పని చేసి మండలానికి మంచి పేరు తీసుకుని రావాలని యూటీఎఫ్ మాజీ జిల్లా కార్యదర్శి అబ్దుల్ లతీఫ్ కోరారు. మండలానికి వచ్చిన ఉపాధ్యాయులకు సోమవారం మండల విద్యావనరుల కేంద్రం వద్ద యూటీఎఫ్ ఆధ్వర్యంలో స్వాగతం పలికారు. సమావేశంలో యూటీఎఫ్ మాజీ జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ దశాబ్దాలుగా ఉపాధ్యాయులకు మెడికల్ రీయింబర్స్మెంట్ ,హెల్త్ కార్డ్,ఇన్కమ్ టాక్స్, ఈ.ఫైలింగ్ వంటి సేవలను పూర్తిగా ఉచితంగా యూటీఎఫ్ అందిస్తున్నదని తెలిపారు. ఉపాధ్యాయుల సమస్యలను యూటీఎఫ్ పక్షాన పరిష్కరించామని పేర్కొన్నారు. అందరికీ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని ప్రకటించారు. పాఠశాలలకు వచ్చే పేద పిల్లలకు న్యాయం చేయాలని, అంకిత భావంతో పనిచేయాలని, సమయపాలన పాటించాలని సూచించారు. మండలాన్ని విద్యా భివృద్ధిలో మొదటి స్థానంలో నిలపాలని కోరారు. యూటీఎఫ్ మండల అధ్యక్షులు రమేష్ నాయుడు, నాయకులు మహబూబ్ బాషా, నరసింహయ్య, షేక్షావలి పాల్గొన్నారు.

## గ్యాస్ లీక్ బాధితుడు అనిల్‌కు మెరుగైన వైద్యం అందించాలి

– సిపిఐ



**వెల్దుర్తి, అక్టోబర్ 13, పభాతవార్త :** మండలంలోని ఎస్.బోయినపల్లి గ్రామానికి చెందిన గ్యాస్ లీక్ బాధితుల కుటుంబంలో ముగ్గురు చనిపోగా కర్నూలు ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతున్న 9 సంవత్సరాల బాలుడు అనిల్‌కు మెరుగైన వైద్యం అందించాలని సిపిఐ మండల కార్యదర్శి అన్నారు. ఈ సందర్భంగా ఆయన సోమవారం సిపిఐ కార్యాలయంలో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఒక్కొక్కరికి రూ.20లక్షలు ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఆ కుటుంబానికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలన్నారు. సంబంధిత గ్యాస్ వారు ఆ బాలున్ని హైదరాబాద్‌లోని ప్రైవేట్ వైద్యశాలలో మెరుగైన వైద్యసేవలు అందించాలన్నారు. సిపిఐ నాయకులు కోకిలరాజు, గిరి, చిన్నమాదులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు అర్థమయ్యేలా బోధించాలి

– డీఎస్సీ 2025 ఉపాధ్యాయులతో ఎంఆర్‌సి వద్ద ఎంఇఓ –1 ఇందిర...



**వెల్దుర్తి, అక్టోబర్ 13, ప్రభాతవార్త :** స్థానిక ఎంఇఓ కార్యాలయంలో డీఎస్సీ 2025 నూతన ఉపాధ్యాయులు సోమవారం ఎంఇఓ–1 ఇందిరను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎంఇఓకు వారు పరిచయం చేసుకున్నారు. ఎంఇఓ ఇందిర మాట్లాడుతూ మీరు కొత్తగా ఉపాధ్యాయ వృత్తిలో చేరుతున్నారు. మీరు విద్యార్థుల పట్ల అంకిత భావంతో ఉండాలన్నారు. ఆవేశానికి లోను కాకుండా వారికి విద్యాబుద్ధులు నేర్పాలన్నారు. భవిష్యత్‌లో ఉన్నతస్థాయికి ఎదగాలన్నారు.

## మండలం నుండి ప్రధాని సభకు 85 బస్సులు



**మిడుతూరు, అక్టోబరు 13, ప్రభాతవార్త :** ఈ నెల 16న దేశ ప్రధాని నరేంద్రమోడీ శ్రీశైలం, కర్నూలుకు వస్తున్న సంధర్భంగా నన్నూరు వద్ద జరిగే సభకు మిడుతూరు మండలం నుండి ప్రజలు వెళ్ళేందుకు 85 బస్సులు ఏర్పాటు చేసినట్లుగా ఎపిఎం సుబ్బయ్య తెలిపారు. సోమవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతు దాదాపు 3400 మంది పొదుపు లక్ష్మి మహిళలు, మమాత్మగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం శ్రామికులు, అగ్రికల్చర్ రైతులు మొదలగు వారిని తరలించేందుకు మడల కేంద్రంలో పంచాయితీ కార్యదర్శిలు, వెలుగు సిబ్బంది, బుక్కీపర్లు, ఫీల్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్లతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎపిఓ నాగమ్మ, ఇంజనీర్ కన్సల్టెంట్ షబాన పరిపాలనాధికారిం పాల్గొన్నారు.

## పీహెచ్‌సీ వైద్యులకు పదోన్నతులు కల్పించే వరకు పోరాటం




**గోనెగండ్ల, అక్టోబరు 13, ప్రభాతవార్త :** పీహెచ్‌సీ వైద్యులకు పదోన్నతులకు కల్పించే వరకు పోరాటం చేస్తామని సీహెచ్‌వో మేరిగోల్డ్, ఎంపీహెచ్‌వో హనుమంతు,సుధాకర్ అన్నారు. సోమవారం గోనెగండ్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు వైద్యులకు మద్దత్తుగా సీహెచ్‌వో, ఎంపీహెచ్‌వో, ఎంపీహెచ్‌సి, ఏఎన్ఎంలు, ఆశావర్కర్లు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. వారు మాట్లాడుతూ పీహెచ్‌సిలలో ఎళ్ల తరబడి పని చేస్తున్నప్పటికి పదోన్నతులు లేవన్నారు. పోరుగు రాష్ట్రాలలో టౌమ్‌బౌండ్ ప్రమోషన్‌లు కల్పిస్తుంటే మన రాష్ట్రంలో మాత్రం ఈ విధానం అమలు కావడం లేదన్నారు. జీవో నెం.99 ద్వార అన్ సర్వీస్ పీజీ కోటా కేవలం 15 శాతానికి తగ్గించి ఆరు విభాగాలకు మాత్రమే పరిమితి చేయడం సరికాదన్నారు. దీన్ని పై పోరాటం చేస్తున్నా ప్రభుత్వం స్పందించడం లేదన్నారు. ఇలాగైతే పీహెచ్‌సీ వైద్య వ్యవస్థ పూర్తి దెబ్బతింటుందన్నారు. ఇప్పటికైన ప్రభుత్వం స్పందించి తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్లు లక్ష్మికాంతమ్మ, శాంతమ్మ, పీహెచ్ఎన్ భారతి, విజయలక్ష్మి, ఎంపీహెచ్‌సీ, ఏఎన్ఎంలు ఎంఎల్‌హెచ్‌పీ, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

## కలెక్టరేట్ ముట్టడిని జయప్రదం చేయండి

– భారత ప్రధాన న్యాయమూర్తిపై దాడి చేసిన వారిని శిక్షించాలి
– ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు ఆనంద్



**కౌతాళంరూరల్, అక్టోబరు 13, ప్రభాతవార్త;** భారత ప్రధాన న్యాయమూర్తి భూషణ్ రామకృష్ణ గవాయిపై జరిగిన దాడిని ఖండిస్తూ చేపట్టే జిల్లా కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు ఆనంద్, ఎంఎస్పీ కౌతాళం మండల అధ్యక్షులు కుంబళనూరు శంకరప్ప పిలుపునిచ్చారు. సోమవారం వారు విలేకరులతో మాట్లాడుతూ భారతదేశ ప్రధాన న్యాయమూర్తిపై దాడి చేయడం దారుణమన్నారు. దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. దాడులు జరగకుండా చట్టాలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పీ కౌతాళం మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రాంబాబు, ఎంఎస్పీ లింగాలదిన్నె నాగరాజు, కామవరం తిమోతి, కోడేరు బసవ, బాపురం, వెంకోబ, కుంబళనూరు స్వామి, హనుమయ్య, కుంటనహాల్ ప్రసాద్, ఈరన్న పాల్గొన్నారు.

## బాలికలు అన్నిరంగాల్లో రాణించాలి

– నెహ్రూ మెమోరియల్ పాఠశాలలో ఘనంగా అంతర్జాతీయ బాలికా దినోత్సవం



**ఆదోనిలీగల్, అక్టోబరు 13, ప్రభాతవార్త ;** బాలికలు అన్నిరంగాల్లో రాణించాలని సీడీపీఓ ఢిల్లీశ్వరి సూచించారు. ఆదోని పట్టణంలోని నెహ్రూ మెమోరియల్ పాఠశాలలో సోమవారం అంతర్జాతీయ బాలిక దినోత్సవ కార్యక్రమాన్ని ఐసీడీఎస్ సీడీపీఓ ఢిల్లీశ్వరి ఆధ్వర్యంలో నిర్వహించారు. బాలికలకు ఆటల పోటీలు, రన్నింగ్, లెమన్ స్పూన్, డ్రాయింగ్, వ్యాస రచన పోటీలు నిర్వహించారు. సీడీపీఓ మాట్లాడుతూ బాలికలు అన్ని రంగాల్లో రాణించాలని పిలుపునిచ్చారు. బాగా చదువుకుని ఉన్నతంగా రాణించాలని పిలుపునిచ్చారు. బాలికలు శారీరక, మానసిక ఆరోగ్యం కాపాడుకోవాలన్నారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ప్రతిఏటా బాలిక దినోత్సవ వేడుకలను చేపడతామన్నారు. అనంతరం గెలుపొందిన బాలికలకు బహుమతులను అందించారు. పాఠశాల హెచ్ఎం, ఉపాధ్యాఉయలు, సూపర్‌ఐజర్లు, అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లు పాల్గొన్నారు.

## గో బ్యాక్ నరేంద్ర మోడీ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి




**ఆలూరు, అక్టోబరు 13, ప్రభాతవార్త :** వామపక్షాల ఆధ్వర్యంలో ఈ నెల 15న చేపట్టే గో బ్యాక్ నరేంద్ర మోడీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సిపిఐ, సిపిఐ జిల్లా నాయకులు అంజిబాబు,భూపేష్ పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక సిపిఎం పార్టీ కార్యాలయంలో మైన అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు దేశ ప్రధాని నరేంద్ర మోడీ జీఎస్టీ సుంకాల తగ్గింపు ఘనకార్యం గురించి మాట్లాడేందుకు ఈ నెల 16న కర్నూలుకు వస్తున్నారని, అధికారంలోకి వచ్చి 16 నెలలులో రాష్ట్రానికి నాలుగు సార్లు వచ్చి రాష్ట్ర అభివృద్ధికి నిధులు ఇవ్వలేదన్నారు. రాష్ట్రానికి చట్టబద్ధంగా ఇచ్చిన ప్రత్యేక హోదా, వెనుకబడిన రాయలసీమ ఉత్తరాంధ్ర అభివృద్ధి కోసం ప్రత్యేక ప్యాకెజి, పోలవరం ప్రాజెక్టు, రాజధాని నిర్మాణం,కడప ఉక్కు పరిశ్రమ నిర్మానానికి నిధులు ఇవ్వక పోవడమేకాక విశాఖ ఉక్కును ప్రైవేటీకరణ చేయడానికి ఋశత విధాలుగా ప్రయత్నాలు చేస్తున్నరని వారు విమర్శించారు. రాష్ట్రానికి అన్యాయం జరిగిన పట్టించుకోని ప్రభుత్వం కేంద్రానికి భజన చేస్తుందన్నారు. 15న జరిగే కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు. నాయకులు హనుమంతు, నారాయణస్వామి, షాకీర్, మైనా కృష్ణ, వెంకటేశ్వర్లు, విటల్, రామాంజనేయులు, రంగన్న, గోపాల్, సిద్దిలింగ పాల్గొన్నారు.

## విద్యుత్‌షాట్ సర్క్యూట్‌తో పశువుల పాక దగ్ధం



**రుద్రవరం, అక్టోబర్ 13, ప్రభాతవార్త :** పేరూరు గ్రామంలో సోమవారం తెల్లవారుజామున విద్యుత్‌షాట్ సర్క్యూట్ సంభవించడంతో అగ్రి ప్రమాదం జరిగి పశువు లపాక దగ్ధం అయి పశువులు తీవ్రగాయాల పాలైన సంఘటన చోటు చేసుకుంది. బాధితులు, గ్రామస్థులు తెలిపిన సమా చారం మేరకు గ్రామానికి చెందిన తప్పెట నాగశేషు అనే రైతుకు సంబంధించిన పశువు లపాక సోమవారం తెల్లవారుజామున సుమారు 2 గంటల సమయంలో విద్యుత్‌షాట్ సర్క్యూట్ సంభవించడంతో ఆప్రమాదం గమనించిన బాధితుడు నాగశేషు వెంటనే స్పందించి హుటాహుటిన పశువులను బయటకు తీసుకువచ్చారన్నారు. ప్రమాదంలో రెండు గేదెలు, ఒక ఆవు, రెండు దూడలు, నాలుగు లేగదూడలు, మూడు మేకలు మేక పిల్లలు ఈప్రమాదానికి గురయ్యాయన్నారు. ముఖ్యంగా మూడు పెద్దగేదెలు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డా యన్నారు. సమాచారం తెలుసుకున్న మండల పశువైద్యాధికారి మనోరంజన్ ప్రతాప్ హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని గాయాలపాలైన పశువులకు వైద్యపరీక్షలు నిర్వహించి మెరుగైన వైద్యం అందించారని బాధితుడు, గ్రామస్థులు తెలిపారు. నష్టపోయిన రైతును ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్థులు కోరారు.

# హొళగుంద మండల ప్రజలకు.. తాగునీటి ఎద్దడి తలెత్తకుండా చూస్తాం

**- జెడ్పీ నిధులు రూ.19 లక్షలతో మంచినీటి సంపు ఏర్పాటు : ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి**



**హొళగుంద, అక్టోబరు13, ప్రభాతవార్త;** హొళగుంద మండల ప్రజలకు తాగునీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు తీసుకుంటామని ఆలూరు ఎమ్మెల్యే బుసినే విరుపాక్షి పేర్కొన్నారు. సోమవారం మండలకేంద్రమైన హొళగుందలోని ఎంపీడీఓ కార్యాలయం వెనక భాగంలో రూ.19 లక్షలు జెడ్పీ నిధులతో మంచినీటి సంపుకు ఎమ్మెల్యే విరుపాక్షి వైఎస్సార్సీపీ మండల కన్వీనర్ షఫీవుల్లా, వైఎస్సార్సీపీ జిల్లా ఉపాధ్యక్షులు ఎల్లార్తి గిరి ఆధ్వర్యంలో సర్పంచ్ తనయుడు పంపాపతి, ఎంపీపీ తనయుడు ఇషా, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ బావ శేషప్పల సమక్షంలో భూమిపూజ చేశారు. హొళగుంద మండల ప్రజలు ప్రతిఏటా వేసవిలో తాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడేవారన్నారు. ఇకపై అలాంటి ఇబబ్బందులు ఉండవన్నారు. సంపు ఏర్పాటు అయితే మండల ప్రజలకు తాగునీటి సమస్య ఉండదన్నారు. ప్రజలకు మంచి చేయడం కోసం పార్టీలకు అతీతంగా ముందుంటామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అలాగే హొళగుంద-ధణాపురం వరకు అధ్వానంగా ఉన్న రోడ్డు వేయాలని కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అధికారులు హొళగుంద నుంచి హెబ్బటం వరకు మాత్రమే వేస్తామని చెబుతున్నారన్నారు. హొళగుంద-ధణాపురం వరకు రోడ్డు వేసేంతవరకు ప్రజలతో కలిసి ఉద్యమిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్‌గౌడ్, వైఎస్సార్సీపీ నాయకులు కాకి పక్కీరప్ప, సింధువాళం క్రిష్ణయ్య, దొండే సిద్ధప్ప, హనుమప్ప, రామకృష్ణ, రఫిక్, ఎస్‌డీఐ నాయకులు హమీద్, సుభాన్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో విచ్చలవిడిగా.. నకిలీ మద్యం అమ్మకాలు




**పత్తికొండ,అక్టోబరు 13,ప్రభాతవార్త:** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నకిలీ మద్యం అమ్మకాలు విచ్చలవిడిగా అమ్మకాలు జరుగుతున్నాయని పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ విమర్శించారు. సోమవారం పార్టీ ఆదేశాల మేరకు పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులతో కలిసి ఎక్సైజ్‌స్టేషన్ ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు ప్రజల ప్రాణాలను పణంగా పెట్టి కూటమి నాయకులు అక్రమ మద్యం వ్యాపారాలు చేస్తు కోట్లకు పడగలెత్తుతున్నారన్నారు. నకిలీ మద్యం తయారీపై కూటమి ప్రభుత్వం స్వచ్ఛంధంగా సిబిఐ విచారణ కోరాలని, రాష్ట్రంలో ఎక్సైజ్‌శాఖ మొద్దు నిద్రపోతున్నదని ఆమె విమర్శించారు. పల్లెలు, పట్టణాలు అనే తేడా లేకుండ నకిలీ మద్యం అమ్మకాలు చేస్తున్నారని, ఇప్పటికే పత్తికొండ నియోజకవర్గంలో, అనంతపురం జిల్లా నకిలీ మద్యం తాగి పలువురు మృతి చెందిన సంఘటనలు చోటు చేసుకున్నాయన్నారు. చిత్తూరుజిల్లా ములకల చెరువు, ఇబ్రహీంపట్నం వద్ద దొరికిన నకిలీ మద్యం డంపులే ఉదాహారణ అని ఆమె తెలిపారు. అనంతరం ఎక్సైజ్ శాఖ అధికారులకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని జడ్పీటిసిలు, ఎం.పి.టి.సి.లు, సర్పంచులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రధానమంత్రి పర్యటన కై.. వైద్య శిబిరాలు ఏర్పాటు



**కర్నూలు హాస్పిటల్ అక్టోబర్ 13 ప్రభాతవార్త :** జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి ఆదేశాలమేరకు కర్నూలు వైద్య కళాశాల ఆడిటోరియం నందు ప్రదానమంత్రి కార్యక్రమము (16.10.2025) నందు వైద్య శిబిరముల ఏర్పాటుపై వైద్య సిబ్బందికి శిక్షణా కార్యక్రమం నిర్వహించడమైనది. ఈ శిక్షణా కార్యక్రమం నందు డి ఐ ఓ డాక్టర్ ఉమా మాట్లాడుతూ 11 చోట్ల పార్కింగ్ సదుపాయము ఏర్పాటుచేయడం జరిగినదని , ప్రతి పార్కింగ్ ఏరియా నందు వైద్యాదికారి , స్టాఫ్ నర్స్ , సూపర్వైసర్ , ఎం ఎల్ హెచ్ పి ,ఏఎన్ఎం ,ఆశ ,లతో కూడిన టీం వారికి కేటాయించిన ప్రదేశమునందు ప్రథమ చికిత్స కిట్ మరియు అవసరమైన మందులు , ఓ ఆర్ ఎస్ పాకెట్లు అందుబాటులో ఉంచుకొని , తదుపరి ప్రతి గ్యాలరీలో హెల్త్ టీం ( డాక్టర్ ,ఏ ఎన్ ఎం, ఆశా ) మెడికల్ కిట్ తో సహా అందుబాటులో ఉండి సమావేశానికి హాజరు అయిన సందర్శకులకు వైద్య సేవలు అధిచాలని తెలిపారు. వీటితో పాటు 108 ,104 వాహనాలు కూడా అందుబాటులో ఉంటాయని వారు తెలిపారు. డిబిసిఎస్ డాక్టర్ సంధ్యరెడ్డి , డిపిఓ ఎన్ హెచ్ ఎం విజయరాజు, డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ పద్మావతి , వైద్యాధికారులు , సూపర్వైసర్లు, ఆరోగ్య కార్యకర్తలు , ఆశా కార్య కర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సబ్‌జైలును తనిఖీ చేసిన జడ్జి



**నందికొట్కూరు,అక్టోబరు 13,ప్రభాతవార్త:** స్థానిక సబ్‌జైల్ ను జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి మరియు సీనియర్ సివిల్ జడ్జి బి.లీలా వెంకటశేషాద్రి ఆకస్మిక తనిఖీ చేశారు. సోమవారం జరిగిన ఈ కార్యక్రమంలో సబ్‌జైల్ లోని ఖైదీలతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించి న్యాయ సేవల గురించి వివరించారు. ఉచిత న్యాయ సేవలను, లీగల్ ఎయిడ్ క్లినిక్ ద్వారా న్యాయ సేవలు పొందవచ్చున్నారు. ఏదైన న్యాయపరమైన సేవల కోసం ఉచిత న్యాయవాది ద్వారా గానీ స్థానిక మండల న్యాయ సేవా కేంద్రం వద్దగానీ ఉచిత హెల్ప్‌లైన్ నెం.15100 ద్వారా ఫిర్యాదు చేయవచ్చున్నారు. అనంతరం జైలులోని పరిసరాలను, భోజన సదుపాయాలు, వైద్యం గురించి జడ్జి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సబ్‌జైల్ అధికారి కె.రఘునాథ్‌రెడ్డి, ఉచిత న్యాయవాది ఎస్.మద్దయ్య, వైద్యాధికారి డా. కె.ప్రవీణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సురక్షిత దీపావళి అందరి బాధ్యత

**- లైసెన్సులేని టపాకాయ దుకాణదారులపై కఠిన చర్యలు**

**ఆళ్లగడ్డ, అక్టోబర్ 13, ప్రభాతవార్తః**



సురక్షిత దీపావళి అందరి బాధ్యత అని ప్రతిఒక్కరు దీపావళి పండుగను కుటుంబంతో సంతోషంగా నిర్వహించుకోవాలని అలాగే లైసెన్సులు లేని టపాసుల దుకాణదారులపై కఠిన చర్యలు తప్పవని ఆళ్లగడ్డ రూరల్ సిఐ మురళీధర్‌రెడ్డి తెలిపారు. సోమవారం రూరల్ పోలీస్‌స్టేషన్ ఆయన కార్యాలయంలో విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈసందర భంగా ఆయన మాట్లాడుతూ రూరల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో దీపావళి పండుగకు బాణసంచా వ్యాపారులపై ప్రత్యేక దృష్టిపెట్టామన్నారు. దీపావళి పండుగ సందర భంగా ఎటువంటి ప్రమాదాలు జరగకుండా పోలీస్‌శాఖ ముందస్తు చర్యలు చేపట్టిందన్నారు. టపాకాయలు కొనుగోలుచేసే వారు తప్పనిసరిగా లైసెన్సులు కలిగిన వ్యాపారుల వద్దనే కొనుగోలు చేయాలన్నారు. ఎవరైనా అనుమతులు లేకుండా స్టాల్స్ వేసినా, బాణసంచా నిల్వ ఉంచినా, విక్రయించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రజలందరు దీపావళి పండుగను సంతోషంగా నిర్వహించుకోవాలని ఆయన తెలిపారు.

# గోనెగండ్లలో వైసీపీకి షాక్..

**- ఎంపీటీసీ,మండల ఉపాధ్యక్ష పదవికి,వైసీపీ పార్టీకి రమణికుమారి రాజీనామా**

**గోనెగండ్ల,అక్టోబరు,13,ప్రభాతవార్త** గోనెగండ్లలో వైసీపీకి గట్టి షాక్ తగిలింది.ఆపార్ టికి చెందిన గోనెగండ్ల ఎంపీటీసీ రమణికుమారి తన పదవులకు రాజీనామా చేశారు.సోమవారం ఉదయం తన అనుచరులతో కలసి రమణికుమారి ఎంపీడీవో కార్యాలయంను చేరుకొని తన రాజీనామా పత్రంను ఎంపీడీవో మణిమంజరికి అందజేశారు.అలాగే తాలుకా వైసీపీ బీసీ సెల్ అధ్యక్షుడు మురళీనాయుడు తన పదవికి రాజీనామ చేశారు.తన రాజీనామా పత్రంను జిల్లా వైసీపీ పార్టీ అధ య్యక్షుడు ఎస్వీ మోహన్‌రెడ్డికి పంపారు.మురళీనాయుడు కుటుంబం గతంలో నుంచి రాజకీయ నేపధ్యం కలిగిన కుటుంబం.ఆ కుటుంబం నుంచి మరళీనాయుడి తండ్రి వాసుదేవనాయుడు,తల్లి లక్ష్మిదేవమ్మ,మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్‌లుగా గతంలో ఎన్నికయ్యారు.మురళీనాయుడు పార్టీకి రాజీనామా చేయడంతో గోనెగండ్లలో వైసీపీకి వచ్చే స్థానిక ఎన్నికలలో గట్టి దెబ్బ తగనున్నట్లు టీడీపీ నాయకులు బావిస్తున్నారు.తమ పదవులకు రాజీనామా చేసిన అనంతరం మురళీనాయుడు,మండల ఉపాధ్యక్షురాలు రమణికుమారి తన అనుచరులతో కలసి ఎమ్మిగనూరుకు ప్రత్యేక వాహనాలలో బయలు దేరారు.అక్కడ ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి సమక్షంలో టీడీపీలో చేరుతున్నట్లు వారు ప్రకటించారు.

# జనసేన పార్టీకి చెందిన ముగ్గురు దేవస్థానం నూతన ధర్మకర్తల మండలి సభ్యులుగా..



**శ్రీశైలం అక్టోబర్ 13 ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ ప్రజల మేలుకోరే మనసున్న మంచి మనిషి గొప్ప వ్యక్తి జనసేన పార్టీ అధినేత ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ కొణిదల పవన్ కళ్యాణ్ గారి ఆశీస్సులతో జనసేన పార్టీ తరఫున శ్రీశైల ధర్మకర్త మండలిలో ముగ్గురికి అవకాశం రావడంతో సంతోషం వ్యక్తం..శ్రీశైలం దేవస్థానంలో నూతనంగా ఏపీలో కూటమి ప్రభుత్వం ప్రకటించిన ధర్మకర్తల మండలి చైర్మన్,సభ్యుల ప్రమాణస్వీకారం క్షేత్రంలోని చంద్రవతి కళ్యాణ మండపంలో అట్టహాసంగా ప్రారంభమైంది ఈరోజు జరిగిన బోర్డ్ సభ్యుల ప్రమాణస్వీకారంలో జనసేన పార్టీకి చెందిన ముగ్గురు దేవస్థానం నూతన ధర్మకర్తల మండలి సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేశారు ఇందులో "శ్రీమతి జావాజీ రేఖ" గారు " ఆళ్ల అనిల్ కుమార్" గారు "దేవకీ వెంకటేశ్వర్లు" గారు ప్రమాణస్వీకారం చేశారు వీరితోపాటు 12 మంది సభ్యులు ప్రమాణస్వీకారం చేశారు జనసేన పార్టీ తరఫున శ్రీశైల దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ సభ్యులుగా ఎంపికైనందుకు సంతోషం వ్యక్తం చేశారు శ్రీశైలం అభివృద్ధికి కృషి చేస్తామని తమ వంతు పాటుపడతామని తమని శ్రీశైల దేవస్థానం నూతన ట్రస్ట్ బోర్డులో అవకాశం కల్పించిన ఏపీ సీఎం "చంద్రబాబు నాయుడు" గారికి అలానే జనసేన పార్టీ అధినేత శ్రీయుత "పవన్ కళ్యాణ్" గారికి కృతజ్ఞతలు తెలియజేశారు శ్రీశైలం శ్రీ భ్రమరాంబ దేవి మల్లికార్జున స్వామి వార్ల ఆశీస్సులు ఎప్పుడూ ఉండాలని కోరారు. ఈరోజు జరిగిన బోర్డు ప్రమాణస్వీకార కార్యక్రమంలో జనసేన పార్టీ ఉమ్మడి కర్నూలు జిల్లా కోఆర్డినేటర్ శ్రీ చింతా సురేష్ బాబు గారు హాజరైన జనసేన పార్టీ తరఫున ఎన్నికైన సభ్యులకు ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు అలానే జనసేన పార్టీ తరఫున ముగ్గురు నూతన ధర్మకర్త మండలిలో ప్రమాణ స్వీకారానికి జనసేన పార్టీ ఉమ్మడి కర్నూలు జిల్లా ప్రచార కమిటీ కోఆర్డినేటర్ కె. శ్రీరాములు గారు జనసేన పార్టీ (శ్రీశైలం) ఉమ్మడి కర్నూలు జిల్లా జనసేన పార్టీ కార్యనిర్వహణ కార్యదర్శి జనసేనపార్టీ శ్రీశైలంనియోజకవర్గం సమన్వయకర్త..గారు ..రౌతు అశోక్ కుమార్ నూతన ధర్మకర్తలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు హరి, పింకీ బుజ్జి, జడ్డా దేవరాజ్,తోట మల్లికార్జున, సురేష్, శ్యామ్,సోమేశ్ మల్లికార్జున భారీగా జనసేన పార్టీ నాయకులు,కార్యకర్తలు వీర మహిళలు,అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# మన ప్రదానమంత్రి జిల్లాపర్యటనకు అందరూ సిద్దంకావాలి



**నంద్యాల, అక్టోబరు 13,ప్రభాతవార్తప్రతినిధి** మన దేశ ప్రదాన మంత్రి నరేంద్ర జిల్లా పర్యలన విజయ వంతము చేయడానికి నంద్యాల ప్రజలు సిద్దంకావాలని .జిల్లా బిజేపి అధ్యక్షులు అబిరుచి మధు పిలుపు నిచ్చారు. ఈ నెల 16వ తేదిన మన ప్రదాన మంత్రి ఉమ్మడి కర్నూలు జిల్లా పర్యటను పురస్కరించుకుని నంద్యాల మున్సుపల్ టౌన్ హాలునందుకు కూమి నేతల సన్నాహక సమావేశము నిర్వహించారు. ఈ సమావేషానికి నంద్యాలలో టిడిపి బిజేపి జన సేన కార్యకర్తలు బారీ సంఖ్యలో హాజరు అయ్యారు. ఇందులో పాల్గొర్న బిజేపి జిల్లా అద్యక్షులు అబిరుచి మదు మాట్లాడుతూ ప్రదన మంత్రి తొలిసారిగా ప్రదాన మంత్రి హోదాలో నంద్యాల పేలపై అడుగుపెడుతున్నారు. ఇది మే జిల్లా ప్రజలకు గర్వకారణము అయన పర్యటన చారిత్రాత్మకముగా నిలుపుదాం రండి అంటు పిలుపు నిచ్చారు. సూపరు సిక్సు పథకాలు సూపర్ సక్సెస్ కావడము ప్రజలవిశ్వాసానికి నిదర్శనము ఈ విజయానికి రాష్ట్ర నాయకత్వం తో పాటు కేంద్ర ప్రభుత్వ సహకారము కూడా కీలకము అన్నారు. జిఎస్టి సంస్కరణలు చిన్న వ్యాపారుల నుంచి పెద్ద వ్యాపారుల వరకు అందరికి మేలు చెస్తాయి. ప్రజల అర్థిక స్థితిని బలోపేతము చేస్తాయిఈ ప్రయోజనాలను ప్రజలందరిఇకి చేరవేడము మనే కర్తవ్యము అన్నారు.

# రాష్ట్రంలో విచ్చల విడిగా నకిలీ మద్యం అమ్మకాలు - ఎమ్మెల్యే

**- టిడిపి బడాబాబులే ప్రధాన సూత్రదారులు**



**అలూరు,అక్టోబరు 13,ప్రభాతవార్త:** రాష్ట్రంలో విచ్చలవిడిగా నకిలీ మద్యం అమ్మకాలు టిడిపి బడానాయకుల ఆధ్వర్యంలో జరుగుతున్నాయని ఆలూరు ఎమ్మెల్యే బుసినే విరుపాక్షి ఆరోపించారు.. సోమవారం రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు స్తానిక పార్టీ కార్యాలయం నుండి ఎమ్మెల్యే ర్యాలీ నిర్వహించి ఎక్సైజ్ శాఖ సిఐ లలితాదేవికి వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతు కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే గత ప్రభుత్వ విధానాలను రద్దు చేసి నకిలీ మద్యం అమ్మకాలకు తెరలేపారని ఇందులో టిడిపి బడాబాబుల ఆధ్వర్యంలో నకిలీ మద్యం తయారీ కేం ద్రాలు నడుస్తున్నాయని,చిత్తూరు జిల్లా, ఇబ్రహీంపట్నంలో పట్టుబడ్డ నకిలీ మద్యం తయారీ కేంద్రాలే ఉదాహరణ అని ఆయన తెలిపారు. జయచం ద్రారెడ్డి తన ఎన్నికల అఫిడవిట్‌లో తనకు ఆఫ్రికాలో డిస్టరీలు ఉన్నట్లు తెలిపిన అతడికి పార్టీ టికెట్ ఇచ్చారంటే ఎన్నికల ముందు నాటికే నకిలీ మద్యం తయారికీ బీజం వేసినట్లు ఉందని ఆయన తెలిపారు. నకిలీ మద్యం ఆరోపణలపై వెంటనే సిబిఐ దర్యాప్తు జరిగేలా చూడాలి, నకిలీ మద్యం త్రాగి మృతి చెందిన కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని, తదితర డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అధికారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి ఒడల కన్వీనర్ మల్లికార్జున, అరికెర వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు ఎస్కేగిరి బాస్కర్‌నాయుడు, అర్ధగిరి శీనప్ప తదితరులు పాల్గొన్నారు

# నకిలీ మద్యం దందాపై సిబిఐతో దర్యాప్తు జరిగేలా చూడాలి




**- మాజీ ఎమ్మెల్యే గంగుల నాని**

**ఆళ్లగడ్డ, అక్టోబర్ 13, ప్రభాతవార్తః** రాష్ట్రంలో జరుగుతున్న నకిలీ మద్యాన్ని అరికట్టి ప్రజల ప్రాణాలు కాపాడాలని, నకిలీ మద్యం దందాను సిబిఐతో దర్యాప్తు జరిపించేలా చూడాలని వైఎస్సార్‌సీపీ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి అదేశాల మేరకు వైఎస్సార్‌సీపీ మహిళలతో మాజీ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి సోమవారం ఆళ్లగడ్డ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్‌స్టేషన్‌లో వినతిపత్రం సమర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం పాలనలో అన్ని విధాలుగా విఫలమయిందన్నారు. ఎన్నికల ముందు కరెంటు బిల్లులు పెంచం అని చెప్పి అధికారంలోకి వచ్చాక పెంచారని 18సంవత స్రాలు నిండిన మహిళలకు రూ.1500లు ఇస్తామని చెప్పి ఇవ్వలేకపోయారన్నారు. మెడికల్ కళాశాలలు ప్రైవేట్ పరం చేయాలని చుస్తున్నారని, ఆరోగ్యశ్రీ నిలిచిపోయిందని, నిరుద్యోగ సమస్య తాండవిస్తుందని, మొక్కజొన్న రైతులు నష్టపోతున్నా మద్దతు ధర కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయలేక రైతులను నట్టెట ముంచారని రాష్ట్రంలో నకిలీ మద య్యం ప్రొత్సహిస్తు కమిషన్ల కోసం మెడికల్ కళాశాలలను ప్రైవేటుపరం చేయాలని చుస్తున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు మహిళా నేతలు, మహిళలు, జడ్పీటిసిలు, ఎంపీపీలు, సర్పంచులు, ఎంపిటిసిలు, పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు.



# ప్రియదర్శిని విద్యార్థుల ప్రతిభ..

**: మాజీ ఉపరాష్ట్రపతి చేతుల మీదుగా అవార్డులు**



**ప్యాపిలి అక్టోబర్13 ప్రభాతవార్త:** హైదరాబాద్ లోని దాశరథి ఆడిటోరియం లో ఆదివారం జరిగిన జాన్సన్ పబ్లికేషన్స్ వారి టాలెంటోత్సవ్ లో ప్రియదర్శిని విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భారత మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు హాజరయ్యారు. అకాడమిక్, ఆర్ట్స్ తదితర విభాగాల్లో ప్రతిభ చాటుకున్న ప్రియదర్శిని పాఠశాలకు చెందిన విద్యార్థులు అన్సర్, మైథిలి, రామ్ చరణ్ లకు మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు అవార్డులను అందించారు. తమ పాఠశా లచేతులమీదుగా తమ పాఠశాల విద్యార్థులు మాజీ ఉప రాష్ట్రపతి చేతుల మీదుగా అవార్డులు అందుకోవడం ఆనందంగా ఉందని ప్రధానోపాధ్యాయులు పార్థసారథి, కరస్పాండెంట్ రసూల్ బేగం తెలిపారు.

# మహాసభ ఏర్పాట్లలో పాల్గొన్న మంత్రాలయం టీడీపీ ఇన్‌చార్జి

**- మంత్రులు, పార్టీ అధ్యక్షుడితో కలిసి సభను పరిశీలించిన మంత్రాలయం టీడీపీ ఇన్‌చార్జి రాఘవేంద్రరెడ్డి**



**మంత్రాలయం, అక్టోబరు13, ప్రభాతవార్త;** కర్నూలులో జీఎస్టీ సంస్కరణల మహాసభ ఏర్పాట్లలో మంత్రాలయం టీడీపీ ఇన్‌చార్జి ఎన్.రాఘవేంద్రరెడ్డి పాల్గొన్నారు. రాష్ట్ర టీడీపీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, కర్నూలు ఇన్‌చార్జి మంత్రి నిమ్మల రామానాయుడు, భారీ పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్, మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డితో కలిసి మంత్రాలయం టీడీపీ ఇన్‌చార్జి పరిశీలించారు. సభ ఏర్పాట్ల పరిశీలన నిమిత్తం వచ్చిన రాష్ట్ర అధ్యక్షులు, కర్నూలు జిల్లా ఇన్‌చార్జి మంత్రి రామానాయుడికి స్వాగతం పలికి శాలువా వేసి మంత్రాలయం టీడీపీ ఇన్‌చార్జి రాఘవేంద్రరెడ్డి సత్కరించారు. సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు తిక్కారెడ్డి, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు బీటీ నాయుడు, కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, కేడీసీసీ చైర్మన్ విష్ణువర్ధన్‌రెడ్డి, డీసీఎంఎస్ చైర్మన్ నాగేశ్వరయాదవ్, వాహిద్ హుసేన్, మహిళా అధ్యక్షులు నూర్జహాన్, ముఖ్య కూటమి నాయకులు పాల్గొన్నారు.

# మహానందీశ్వరుని హుండి ఆదాయం రూ.63 లక్షలు



**మహానంది, అక్టోబర్ 13, ప్రభాతవార్తః** శ్రీకామేశ్వరీదేవి సహిత మహానందీశ్వరస్వామి వార్లకు హుండి లెక్కింపు ద్వారా రూ.63,84,938లు ఆదాయం వచ్చినట్లు ఈవో శ్రీనివాసరెడ్డి తెలిపారు. సోమవారం మహానంది క్షేత్రంలోని ఉభయ ఆలయాల్లో హుండిలను భక్తులు, సిబ్బంది ద్వారా లెకి 0పు చేశారు. అలాగే అమెరికా డాలర్లు 2 వచ్చినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో నంద్యాల జిల్లా దేవాదాయ ఇన్‌స్పెక్టర్ హరిచంద్రారెడ్డి, ఏఈవో మధు, పర్యవేక్షకులు శశిధర్‌రెడ్డి, నీలకంటేశ్వరరాజు, సుబ్బారెడ్డి, అర్చకులు బాలాజి సేవా సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాని నరేంద్రమోడీ పర్యటనను విజయవంతం చేయాలి

**- ఎమ్మెల్యే భూమా అఖీల ప్రియ**



**ఆళ్లగడ్డ, అక్టోబర్ 13,ప్రభాతవార్తః** ఈనెల 16న ఉమ్మడి కర్నూలు జిల్లాలో ప్రధాని నరేంద్రమోడీ పర్యటనను, సభను విజయవంతం చేయాలని ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖీల ప్రియ తెలిపారు. సోమవారం స్థానిక తమ కార్యాలయంలో ప్రధాని నరేంద్రమోడీ పర్యటన సభకు వెళ్లెందుకు మండల అధికారులతో అలాగే మండల టీడీపీ కన్వీనర్లతో మండల ముఖ్య నాయకులతో సమవేశం నిర్వహించారు. ఈసమావేశంలో టిడిపి నాయకులు భార్గవ్‌రాం, టిడిపి యువ నాయకులు భూమా జగత్ విఖ్యాత్‌రెడ్డి, నియోజకవర్గంలోని మండల అధికారులు, మండలస్థాయి నాయకులు తదితరులు పాల్గొన్నారు.